తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | బుధవారం-06- ఆగస్టు - 2025 | సంపుటి : 3 | సంచిక : 71 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# అకస్మాత్తుగా కుంగిన రోడ్డు

## గొయ్యిలో కూరుకుపోయిన ట్యాంకర్..

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

సోమవారం సాయత్రం హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. నగరం నలువైపులా కుండపోత వర్షం కురిసింది. దీంతో భాగ్యనగరం మొత్తం తడిచి ముద్దైంది. ఇక గంటల తరబడి స్తంభించిన ట్రాఫిక్‌తో నగర ప్రజలు బెంబేలెత్తిపోయారు. ఎటు చూసినా వరద నీటితో రోడ్లన్నీ నదుల్ని తలపించాయి. చాలా చోట్ల లోతట్టు కాలనీలు, సెల్లార్లలోకి భారీగా వరద నీరు చేరింది. మరోవైపు బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ వన్ లో రోడ్డు కుంగిపోయింది. విరంచి ఆసుపత్రికి కూతవేటు దూరంలో ఈ ఘటన జరిగింది. బంజారాహిల్స్‌లోని రోడ్డు నంబర్ 1లో రోడ్డు కుంగిపోయింది. రోడ్డు ఆకస్మాత్తుగా కుంగడంతో అటువైపుగా వెపుగా వస్తున్న వాటర్ ట్యాంకర్ అందులో కూరుకుపోయింది. అదృష్టవశాత్తు వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌తో పాటు క్లీనర్‌కు తీవ్ర గాయాలతో బయటపడ్డారు. అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ట్యాంకర్ ను బయటకు తీశారు జీహెచ్‌ఎంసీ అధికారులు. రహదారి కుంగడంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడిరది.





# అప్పటి సీఎం జోక్యంతో కాళేశ్వరం నిర్మాణం తప్పుదోవ

- కాళేశ్వరం ప్రాజెక్టు అన్ని విషయాల్లో అప్పటి సీఎం కేసీఆర్ జోక్యం
- డిజైన్లు, నిర్మాణం, నాణ్యత లోపాలతో బ్యారేజీలకు నష్టం
- కాళేశ్వరంపై నివేదికలో జస్టిస్ ఘోష్ కమిషన్
- ప్రజంటేషన్‌లో మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కాళేశ్వరం బ్యారేజీల ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణలో అనేక అక్రమాలు, అవకతవకలు జరిగాయి. అప్పటి సీఎం కేసీఆర్ ముందుగానే ఓ నిర్ణయానికి వచ్చి మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణానికి పూనుకొన్నారు. బ్యారేజీల రూపకల్పన నుంచి పరిపాలనా అనుమతులు, నిర్మాణం వరకు అన్నీ ప్రభుత్వ నిర్ణయాలుగా కాకుండా వ్యక్తిగత నిర్ణయాలుగా జరిగాయని జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికలో పేర్కొందని మంత్రి ఉత్తమ్‌టుమార్ రెడ్డి వెల్లడిరచారు. మూడు బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన అన్ని విషయాల్లో అప్పటి సీఎం జోక్యం చేసుకోవడంతో పాటు సూచనలు ఇచ్చారని, ప్రభుత్వాధినేతగా కాకుండా అడ్మినిస్ట్రేషన్ ఎగ్జిక్యూటివ్‌గా

మిగతా 2లో




# కాటన్ మాదిరి కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారు

- సర్ ఆర్థర్ కాటన్ తో కేసీఆర్ ను పోల్చిన హరీశ్ రావు
- తెలంగాణకు కాళేశ్వరం గుండెకాయ వంటిదని వ్యాఖ్య
- రాష్ట్ర భవిష్యత్తు కోసం కాళేశ్వరం, మల్లన్నసాగర్ వంటి ప్రాజెక్టులను కేసీఆర్ నిర్మించారని కితాబు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు రాజమండ్రి వద్ద గోదావరి నదిపై ధవళేశ్వరం బ్యారేజీని కట్టి ఉభయ గోదావరి జిల్లాల ప్రజల గుండెల్లో నిలిచిపోయిన సర్ ఆర్థర్ కాటన్ తో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను పోల్చారు. కాటన్ మాదిరిగానే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్ కూడా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన అన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బ్రిటీష్ పాలనా కాలంలో ధవళేశ్వరం బ్యారేజీని ఆర్థర్ కాటన్ నిర్మించారని... రైతులకు మేలు జరగాలనే ఆకాంక్షతో ఉభయ గోదావరి జిల్లాలనకు సాగునీరు అందించారని హరీశ్ కొనియాడారు. ఆ రోజుల్లోనే కాటన్ మీద బ్రిటీష్ ప్రభుత్వం హెమింగ్టన్ కమిషన్ వేసిందని...



మిగతా 2లో

# బీఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారు

- రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ లేదు..
- బీఆర్ఎస్ నాయకుల మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మడం లేదు
- మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



ఢిల్లీ (తెలంగాణ ముచ్చట్లు)

కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న కామెంట్స్‌కు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజలను మభ్య పెట్టడానికి కాళేశ్వరం గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుల మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మడం లేదని పదే పదే చెప్పింది చెబుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కక్ష సాధించేందుకు బీఆర్ఎస్ పార్టీనే లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ కవిత లిల్లీపుట్ అంటుంది ఆ లిల్లీపుట్ ఎవరో తనకు తెలియదని తెలిపారు. బీఆర్ఎస్‌లో ప్రముఖ నాయకుడు ఆ లిల్లీపుట్ తో తనపై ఆరోపణలు చేపిస్తున్నారని కవిత బహిరంగంగా చెప్పిందని పేర్కొన్నారు.

మంత్రి పదవులప్పుడు తాను ఒక్కసారి కూడా ఢిల్లీకి రాలేదు, మంత్రి పదవి అడగలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

మిగతా 2లో

# పిల్లల్ని అమ్మే గ్యాంగులతో డాక్టర్ నమ్రత లింకులు

- సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో.. వెలుగులోకి సంచలన విషయాలు
- గతంలో పిల్లల్ని అమ్ముతూ.. అరెస్ట్ అయిన నందిని, హర్ష, పవన్ అనే వ్యక్తులతో సంబంధాలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలన సృష్టించి సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సృష్టి ఫెర్టిలిటీ డాక్టర్ నమ్రత కస్టడీకి సంబంధించి పోలీసులు సంచలన విషయాలు బయటపెట్టారు. సృష్టి ఫెర్టిలిటీ డాక్టర్ నమ్రత కస్టడీలో సంచలన విషయాలను రాబట్టినట్లు పోలీసులు చెబుతున్నారు.

మిగతా 2లో









# ఎన్నికల్లో మళ్లీ బ్యాలెట్ విధానాన్ని ప్రవేశ పెట్టాలి

- బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి పేపర్ బ్యాలెట్‌తో ఎన్నికలు నిర్వహించాలి
- వచ్చే సాధారణ ఎన్నికల కల్లా దేశవ్యాప్తంగా బ్యాలెట్‌తోనే ఎన్నికలు నిర్వహించాలి
- ఈసీని కోరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఢిల్లీ (తెలంగాణ ముచ్చట్లు)

ఎన్నికల్లో బ్యాలెట్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో భేటీ అనంతరం కేటీఆర్ విలేకర్లతో మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి పేపర్ బ్యాలెట్‌తో ఎన్నికలు నిర్వహించాలని ఈసీకి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

వచ్చే సాధారణ ఎన్నికల కల్లా దేశవ్యాప్తంగా బ్యాలెట్‌తోనే ఎన్నికలు నిర్వహించాలని ఈసీని కోరినట్లు చెప్పారు.

మిగతా 2లో

# ఫోర్జరీ పత్రాలతో హౌసింగ్ లోన్లు..

- రూ.2.61 కోట్లు కొట్టేసిన కానిస్టేబుల్
- ప్రజలను మోసాల నుంచి కాపాడాల్సిన పోలీస్ కానిస్టేబుల్‌నే ఈ మోసాల వెనుక ఉండటం కలకలం రేపింది.

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

వనపర్తిలో ఘరానా మోసం బయటపడిరది. ఇంటి పత్రాలను ఫోర్జరీ చేసి బ్యాంకులు, ఫైనాన్షియల్ కంపెనీల నుంచి రూ.2.61 కోట్లను కొట్టేసిన ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ప్రజలను మోసాల నుంచి కాపాడాల్సిన పోలీస్ కానిస్టేబుల్‌నే ఈ మోసాల వెనుక ఉండటం కలకలం రేపింది. కాగా మోసపోయిన కంపెనీల్లో పోలీసుల ఇంటి నిర్మాణానికి లోన్లు ఇచ్చే ''భద్రత'' విభాగం కూడా ఉండటం గమనార్హం.

మిగతా 2లో



# గంజాయి గ్యాంగ్‌కు చెక్ పెట్టిన ఈగల్

## ఒడిశా నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న గంజాయి పట్టివేత

- బొలేరో వాహనంలో తరలిస్తున్న 847 కిలోల గంజాయి స్వాధీనం
- బొలేరోలో 26 బ్యాగుల్లో ఉన్న 411 గంజాయి ప్యాకెట్లు స్వాధీనం




హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోలో భాగమైన ఈగల్ టీమ్ పట్టుకుంది. ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తున్నారని పక్కా సమాచారం తెలుసుకున్న పోలీసు సిబ్బంది పట్టుకున్నారు.

మిగతా 2లో

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# అప్పటి సీఎం జోక్యంతో కాళేశ్వరం నిర్మాణం తప్పుదోవ

(మొదటి పేజీ తరువాయి)





పని చేశారని తప్పుపట్టింది. బ్యారేజీల నిర్మాణంలో తీవ్రమైన ఆర్థిక అవతవకలు జరిగాయని, ప్రజాధనం దుర్వినియోగం అయింది. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేనందున బ్యారేజీ నిర్మాణాన్ని మేడిగడ్డ వద్దకు మార్చామనడం నిజాయతీ కలిగిన సమాధానంగా కనిపించడం లేదంటూ 2015 మార్చి 13న అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి రాసిన లేఖలో 2014 అక్టోబరు 24న ప్రాణహితచేవెళ్లకు నీటి లభ్యత అనుమతి వచ్చినట్లు పేర్కొన్న అంశాన్ని జస్టిస్ ఘోష్ ఉదహరించారు' అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రివర్గ సమావేశ అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో కమిషన్ నివేదికలోని ముఖ్యాంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ రూపంలో వివరించారు.

మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించి నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికను అప్పటి సీఎం కేసీఆర్‌తోపాటు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టారు. విశ్రాంత ఇంజినీర్లతో ఏర్పాటు చేసిన కమిటీ తుమ్మిడిహెట్టి, మేడిగడ్డలపై అధ్యయనం చేసి మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణం సరికాదు. ఆర్థికంగా కూడా సరైంది కాదని పేర్కొంది. ఈ కమిటీ నివేదికను ప్రభుత్వం పట్టించుకోలేదు. తాము గోదావరి, ప్రాణహితపై బ్యారేజీల గురించి 2015 ఏప్రిల్ 4న నీటిపారుదలశాఖ మంత్రి, ముఖ్య కార్యదర్శి, ఇంజినీర్ ఇన్ చీఫ్‌లకు నివేదిక సమర్పించామని 2024 జూన్ 25న కమిషన్‌కు ఇచ్చిన నోట్‌లో నిపుణుల కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని హరీశ్‌రావు కూడా నిరాకరించలేదని కమిషన్ పేర్కొంది.

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద బ్యారేజీల నిర్మాణ ప్రతిపాదన, నిర్ణయం అప్పటి సీఎం, సాగునీటి ప్రాజెక్టుల మంత్రిదే.

మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించాలన్న అప్పటి ముఖ్యమంత్రి, మంత్రి ఉద్దేశానికి తగ్గట్లుగా అధికారులు ఎస్.కె.జోషి, మురళీధర్, హరిరాంలు ఈ నివేదికను తొక్కిపెట్టారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి వాప్కోస్‌కు డీపీఆర్ తయారీకి కన్సల్టెన్సీ ఇవ్వడం, దీనికి కొనసాగింపుగా పరిపాలనా అనుమతి ఇవ్వడం అంతా అప్పటి సీఎం, నీటిపారుదల శాఖ మంత్రుల వ్యక్తిగత నిర్ణయమే.

రిజర్వాయర్లు/డ్యాంలలో నిల్వ చేసినట్లుగా ఏడాది మొత్తం నీటిని నిల్వ చేయడం బ్యారేజీలు దెబ్బతినడానికి కారణమైంది.

మేడిగడ్డ బ్యారేజీకి 2016 మార్చి 1న రూ.2,591 కోట్లతో ఇచ్చిన పరిపాలనా అనుమతిని మంత్రివర్గం ముందు పెట్టకుండా అప్పటి సీఎం, నాటి మంత్రి సర్క్యులేషన్ ఆర్డర్‌తోనే ఇచ్చారు. ఇంత అత్యవసరంగా చేయాల్సి రావడానికి కమిషన్‌కు కారణమేమీ కనపడలేదు. దీన్ని తర్వాత క్యాబినెట్ కూడా ర్యాటిఫై చేయలేదు. దీనికి క్యాబినెట్ ఆమోదం పొందకపోవడం లేదా ర్యాటిఫై చేయకపోవడం ప్రభుత్వ బిజినెస్ రూల్స్‌కు విరుద్ధం.బిజినెస్ రూల్స్ ఉల్లంఘనకు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి, సీఎంలను బాధ్యులుగా చేయాల్సి ఉంది. దీనిపై అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి కమిషన్ ఎదుట ఇచ్చిన సాక్ష్యం వాస్తవం కాదు.

వాప్కోస్ 2016 మార్చి 27న సమగ్ర ప్రాజెక్టు నివేదిక అందజేయగా, అంతకుముందే మార్చి 1న ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఇచ్చింది. వాప్కోస్ డీపీఆర్ అందజేయక ముందే 2016 ఫిబ్రవరి 11న అప్పటి సీఎం... ప్రధానికి రాసిన లేఖలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.71,436 కోట్లుగా పేర్కొన్నారు.

ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణ పనులను టర్న్‌కీ పద్ధతిలో ఇవ్వాలని కేంద్ర జలసంఘం సూచించినా, దీనికి భిన్నంగా లంప్సమ్ కాంట్రాక్టు పద్ధతిలో ఇచ్చారు. పెరిగిన బ్యారేజీల నిర్మాణ వ్యయం కూడా ఏమాత్రం సమర్థనీయంగా లేదు.

సీఎం ఆదేశాలతో బ్యారేజీల్లో డ్యాంల మాదిరిగా నిరంతరం నీటిని నిల్వ చేయడంతో భారీ నష్టం వాటిల్లింది. నిర్మాణ సంస్థలతో ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ ఒప్పందం జరగలేదు. ఇందులో ఎల్అండ్‌టీ, ఆఫ్కాన్స్, నవయుగ సంస్థల బాధ్యత కూడా ఉంది. పనులు పూర్తి కాకున్నా అయినట్లు తప్పుడు సర్టిఫికెట్ల జారీ, బ్యాంకు గ్యారంటీలు విడుదల చేయడం అక్రమం. ఓఅండ్ఎం విభాగం, రాష్ట్ర డ్యాం సేఫ్టీ ఆర్గనైజేషన్ విఫలమైంది.

బ్యారేజీల్లో సీకెంట్ పైల్స్ నిర్మాణం నష్టానికి కారణమైంది. నిర్మాణాల్లో నాణ్యత లోపించింది. క్వాలిటీ కంట్రోల్ ప్రమాణాల ప్రకారం మేడిగడ్డ బ్యారేజీలో 37,228 నమూనా పరీక్షలు చేయాల్సి ఉండగా 7,498 మాత్రమే చేశారు. అన్నారం బ్యారేజీలో 0.9 మీటర్ల డిజైన్‌కు గాను 0.45 మీటర్లు మాత్రమే ప్లింత్ స్లాబ్ వేశారు. నేల పరీక్షలు చేయకుండానే సుందిళ్ల, అన్నారం బ్యారేజీల స్థలాలను మార్చి నిర్మించారు.

మేడిగడ్డ 20వ పియర్ ప్లింత్ స్లాబ్, జాయింట్ వద్ద నాణ్యత లేని నిర్మాణంతో లోపం ఏర్పడిరది. గేట్లు తెరిచినప్పుడు దిగువకు విడుదలయ్యే నీరు, ప్రవాహ వేగంతో (షూటింగ్ వెలాసిటీ) అప్రాన్, సీసీ బ్లాక్‌లు చెదిరిపోయాయి. ఇవి బ్యారేజీ దిగువన ఉండాల్సిన నీటిమట్టంపై ప్రభావం చూపాయి.

బ్యారేజీలకు నష్టం వాటిల్లినా నిర్మాణ సంస్థలకు పెనాల్టీ విధించలేదు. పనుల గడువు ముగిసినా వాటి టర్మ్‌ను పొడిగించి నిర్మాణ సంస్థలకు కావాలని మేలు చేకూర్చారు. డీవాటరింగ్, కాఫర్ డ్యాంలకు (నిర్మాణ సంస్థ బాధ్యత అయినప్పటికీ) నిధులు చెల్లించేందుకు కాంట్రాక్టు నిబంధనల్లో మినహాయింపు ఇచ్చారు.

## బీఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)



అయినా అధిష్టానం తనకు మంత్రి పదవి ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవి వదులుకున్నానని గుర్తు చేశారు. రాజకీయాల్లో అన్నదమ్ముల సంబంధం అంటు ఏమి ఉండదని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను సీఎం రేసులో లేనని స్పష్టం చేశారు. హై కమాండ్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానన్నాని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడిరచారు.

## కాటన్ మాదిరి కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారు

(మొదటి పేజీ తరువాయి)



ఆ కమిషన్ కాటన్ ను 900 ప్రశ్నలు అడిగి ఎంతో కాలం వేధించిందని తెలిపారు. అయినా, చివరకు ఏం జరిగింది? ఇప్పటికీ గోదావరి జిల్లాల ప్రజల గుండెల్లో కాటన్ నిలిచిపోయారని అన్నారు. అదే విధంగా చరిత్ర పుటల్లో తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ నిలిచిపోతారని చెప్పారు. తెలంగాణకు కాళేశ్వరం గుండెకాయ వంటిదని హరీశ్ అన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్‌కు కూడా తెలుసని వ్యాఖ్యానించారు. మల్లన్నసాగర్ నుంచి మూసీలోకి నీళ్లు పోయడానికి రూ. 6 వేల కోట్లకు టెండర్లను ఫైనల్ చేశారని... మల్లన్నసాగర్ కాళేశ్వరంలో భాగమేనని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ కోసం కాళేశ్వరం, మల్లన్నసాగర్ లాంటి ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారని చెప్పారు.




## ఎన్నికల్లో మళ్లీ బ్యాలెట్ విధానాన్ని ప్రవేశ పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఈవీఎంలపై తమకు అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. అదీకాక.. అనేక దేశాలు నేటికి బ్యాలెట్ విధానంతోనే ఎన్నికలు నిర్వహిస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలపై బాండ్ పేపర్లతో ప్రజలను వంచించిందని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండక పోతే ప్రజలు శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి ఆయన సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోతే ఎన్నికైన ప్రజా ప్రతినిధుల సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇక బీహార్ ప్రత్యేక ఓటరు సవరణపై కూడా ఈ సందర్భంగా చర్చించామన్నారు. ఓటర్లను ఉద్దేశ పూర్వకంగా తీసేయలేదని ఎన్నికల సంఘం తమకు స్పష్టం చేసిందని వివరించారు. ఓటరు జాబితా సవరణ మంచిదే కానీ.. అందర్నీ విశ్వాసంలోకి తీసుకొని చేయాల్సి ఉందని మాజీ మంత్రి కేటీఆర్ అభిప్రాయపడ్డారు. అన్ని పార్టీలను భాగస్వామ్యం చేసి పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ చేయాలన్నారు. బూత్ లెవల్ కమిటీలతో అఖిల పక్ష కమిటీలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఓటర్లను ఎందుకు తీసేస్తున్నారానే కారణాలపై ఎన్నికల సంఘం జాబితా పెట్టాలన్నారు. దొంగ హామీలు, వాగ్దానాలతోపాటు అమలు చేయని హామీలపై సైతం ఈ సందర్భంగా ఈసీతో చర్చించామన్నారు. కారు గుర్తుని పోలిన సింబల్స్ ఉంచకూడదని ఎన్నికల సంఘాన్ని తాము కోరినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు.

## పిల్లల్ని అమ్మే గ్యాంగులతో డాక్టర్ నమ్రత లింకులు

(మొదటి పేజీ తరువాయి)






పిల్లల్ని అమ్మే గ్యాంగులతో డాక్టర్ నమ్రత లింకులు పెట్టుకున్నట్లు గుర్తించారు. పిల్లల్ని అమ్మటానికి మహారాష్ట్ర, అహ్మదాబాద్, ఆంధ్రకు చెందిన గ్యాంగ్లతో నమ్రత సంప్రదింపులు జరిపినట్లు చెప్పారు. గతంలో పిల్లల్ని అమ్ముతూ.. అరెస్ట్ అయిన నందిని, హర్ష, పవన్ అనే వ్యక్తులతో ఆమెకు సంబంధాలు ఉన్నాయని అన్నారు. ఒక్కొక్క పిల్లాడిని రూ.3 నుంచి రూ.5 లక్షల రూపాయలకు నమ్రత కొనుగోలు చేసినట్లు పోలీసులు వివరించారు.

`బయటపడ్డ సంచలన విషయాలు..

ఐవీఎఫ్ కోసం వచ్చే దంపతులను సరోగసి వైపు మళ్లించి డాక్టర్ నమ్రత అక్రమాలకు పాల్పడినట్లు పోలీసులు చెప్పుకొచ్చారు. హైదరాబాదులోని మరో నాలుగు సెంటర్లు కూడా పిల్లల్ని అమ్మినట్టు గుర్తించినట్లు తెలిపారు. పెట్టికేర్, హెడ్జ్, ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్లు పిల్లల అమ్మకాలు జరిపినట్లు పేర్కొన్నారు. పిల్లల అమ్మకాలతో పాటు యువతి యువకులను కూడా నమ్రత గ్యాంగ్ ట్రాప్ చేసిందని చెప్పారు. యువతి , యువకుల వీర్యకణాలు అండాలను సేకరించి అమ్మేవారని పోలీసులు స్పష్టం చేశారు డాక్టర్ సదానందం.. సృష్టి కేసులో కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు పేర్కొన్నారు. సదానందం ప్రమేయంతోనే.. ఇవన్నీ జరిగాయన్నారు. ప్రతి ఆపరేషన్ వెనకాల సదానందం పాత్ర ఉన్నట్లు గుర్తించినట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం సదానందం గాంధీ ఆసుపత్రిలో అనస్థీషియా డాక్టర్‌గా కొనసాగుతున్నారు. సృష్టి ఫెర్టిలిటీ కేసులో మహిళా డాక్టర్ అరెస్టయ్యారు. ఈ కేసులో డాక్టర్ విధులత పాత్ర ఇదివరకే వెలుగులోకి రావడంతో.. పోలీసులు ఆమెపై లుకౌట్ నోటీసు జారీ చేశారు. ఈ క్రమంలో ఆమెను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. డాక్టర్ విధులత సోమవారం సాయంత్రం విశాఖ వెళ్లేందుకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆమెపై లుకౌట్ నోటీసు ఉండడంతో సిబ్బంది గోపాలపురం పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో ఆమెను గోపాలపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఫోర్జరీ పత్రాలతో హౌసింగ్ లోన్లు..

(మొదటి పేజీ తరువాయి)

బండారు రాకేశ్ అనే కానిస్టేబుల్ ఐదేళ్లుగా లాంగ్ లీవ్‌లో ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో కొత్త మోసానికి తెరతీశాడు. ఫోర్జరీ ఇంటి పత్రాలను సృష్టించి వాటితో గృహ రుణాలు తీసుకోవడం మొదలుపెట్టాడు. ఇందుకోసం పి.హరీశ్ కుమార్, టి.మల్లేశ్, జి.సందీప్ ఎస్.శేఖర్, బి.కిశోర్ కుమార్‌తో కలిసి ఒక ముఠాను ఏర్పాటు చేశాడు. ఈ ఆరుగురు ఓ ముఠాగా ఏర్పడి.. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎల్ఐసీతో పాటు భద్రత విభాగంలోనూ గృహరుణాలు తీసుకున్నారు. ఒక కేసులో ఎస్.శేఖర్ అనే వ్యక్తి ఇంటిని రాకేశ్ కొనుగోలు చేసినట్లుగా నకిలీ పత్రాలు రూపొందించారు. ఆ పత్రాలతో రూ.89.30 లక్షల రుణం తీసుకున్నారు. ఇదే తరహాలో శ్రీనివాసులు అనే వ్యక్తి ఇంటిని ఎస్.శేఖర్ కొనుగోలు చేసినట్లుగా పత్రాలను ఫోర్జరీ చేశారు. అనంతరం హెచ్‌డీఎఫ్‌సీ, భద్రత విభాగం నుంచి రూ.57.59 లక్షల రుణం పొందారు. ఆ తర్వాత అవే డాక్యుమెంట్స్‌తో ప్రతాప్ అనే వ్యక్తికి రూ.40 లక్షలకు ఇంటిని అమ్మేశారు. అలాగే శివశంకర్ అనే వ్యక్తిని స్వాతి కొనుగోలు చేసినట్లుగా దొంగ పత్రాలు సృష్టించి ఎల్ఐసీ నుంచి రూ.38 లక్షలు హౌసింగ్ లోన్ తీసుకున్నారు. ఆ ఇంటిని అరుణ్ భాషా అనే వ్యక్తికి అమ్మి, భద్రత విభాగం నుంచి రూ.37 లక్షల రుణం తీసుకున్నారు. ఇలా మొత్తంగా రూ.2,61,89,000 మోసం చేశారు.

తాజాగా ఈ మోసం బయపడటంతో నిందితులను వనపర్తి పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో బ్యాంకు అధికారులు, భద్రత విభాగం అధికారుల పాత్రపై విచారణ జరుపుతామని తెలిపారు. దర్యాప్తులో మరిన్ని మోసాలు వెలుగు చూసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ కేసు ను చేధించిన వనపర్తి సీఐ ఎం. కృష్ణయ్య, ఎస్సైలు హరిప్రసాద్, రామరాజు, విజయ్ కుమార్ తదితరులను ఎస్పీ అభినందించారు.

## గంజాయి గ్యాంగ్‌కు చెక్ పెట్టిన ఈగల్

(మొదటి పేజీ తరువాయి)




బొలేరో వాహనంలో తరలిస్తున్న 847 కిలోల గంజాయిని నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ దాదాపు రూ.4.2 కోట్లు ఉంటుందని పోలీసు ఉన్నతాధికారులు చెప్పారు. బొలేరో వాహనంలో 26 బ్యాగుల్లో 411 ప్యాకెట్లుగా గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ ఘటనలో ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి ఓ తల్వార్‌తో పాటు బొలేరో వాహనం, వ్యక్తిగత సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సరఫరా చేస్తున్నప్పుడు ఎవరైనా అడ్డు వస్తే తల్వార్‌తో వీరు బెదిరిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. విలేకరుల సమావేశంలో ఎస్పీ సీహె రూపేశ్ గంజాయి కేసుకు సంబంధించిన పలు వివరాలను వెల్లడిరచారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణగా చేయడమే తమ ముందున్న లక్ష్యమని తెలిపారు.

`గంజాయి సప్లై చేస్తున్న అంతరాష్ట్ర ముఠా అరెస్టు

రెండు రోజుల క్రితం పెద్ద మొత్తంలో గంజాయి రవాణా చేస్తున్నారని మాకు సమాచారం వచ్చింది. దాంతో ముందస్తు చర్యల్లో భాగంగా మ్యాక్సీ ట్రక్?ను కనిపెట్టాం. ఆ వాహనంలో పెద్ద ఎత్తున 847 కిలోల గంజాయి దొరికింది. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే నిందితులు వారి వెంట ఒక తల్వార్ (కత్తి)ని పెట్టుకుని తిరుగుతున్నారు. పోలీసులు ఎవరైనా పట్టుకంటే బెదిరింపులకు దిగడం కోసం వాడుతున్నారు. క్రైం నెంబర్ 7/25 సీఎన్‌పీఎస్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. దీంతో పాటు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నాం. కిలా ధానా, రాజేందర్ బజింగ్ వారి పేర్లు. కేసులోకి వెళితే 847 కిలోల గంజాయిని కొనడానికి షఫీ అని ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో ఒక వ్యక్తి ఉన్నాడు. ఇతనే ముఖ్య సూత్రధారి. యూపీలో మొత్తం సప్లై చేస్తుంటాడు. ఈ షఫీ ఒడిశాలో రమేశ్ సిక్రీ, జగదీశ్ కుల్దీప్ అనే ఇద్దరీ వ్యక్తులతో సేకరిస్తున్నాడు. షఫీ పది రోజుల క్రితం రాజమండ్రికి వచ్చి వీళ్లకు ఆర్డర్ ఇచ్చాడు. వీరిద్దరు కిలా ధానా, రాజేందర్ బజింగ్‌ను పెట్టి 847 కేజీల గంజాయిని వేరు వేరు ప్రాంతాల నుంచి సేకరించారు. రాజమండ్రి నుంచి సూర్యాపేట మార్గంలో బెంగళూరు హైవే దగ్గర షఫీ వచ్చి గంజాయి తీసుకుంటాడని సమాచారం ఉంది. అతను తీసుకోక ముందే మేము అడ్డుకుని వాహనాన్ని పట్టుకున్నాం. మాదక ద్రవ్యాల నియంత్రణకు చాలా కేసులు నమోదు చేస్తున్నట్లు ఈగల టీమ్ తెలిపింది. ఇప్పటికే నిర్వహించిన పలు దాడుల్లో పెద్ద మొత్తంలో మత్తుపదార్థాలను సీజ్ చేస్తున్నట్లు ఈగల్ టీమ్ ఎస్పీ రూపేశ్ తెలిపారు. అంతిమంగా ప్రజలు ఈ మత్తు పదార్థాలపై సమాచారాన్ని ఇవ్వాలనుకుంటే 1908కి ఫోన్? చేయొచ్చని ఆయన తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక







## కుషాయిగూడ మార్కెట్ అభివృద్ధికి
# రూ.55 లక్షల నిధులు మంజూరు

- శ్మశాన వాటికల అభివృద్ధికి రూ.5 కోట్లు నిధులు మంజూరు
- పరమేశ్వర్ రెడ్డి, బొంతు శ్రీదేవి యాదవ్,స్వర్ణరాజ్ శివమణి

చర్లపల్లి, తెలంగాణ ముచ్చట్లు:

ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా సర్కిల్ అభివృద్ధికి మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. వివిధ రకాల అభివృద్ధి పనులకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,చెర్లపల్లి ,కాప్రా కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి,స్వర్ణరాజ్ శివమణి. రూ.5.55 కోట్ల నిధులను మంజూరు చేయించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ నియోజకవర్గాని కి పరమేశ్వర్‌రెడ్డి అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను రాబడుతున్నారు.

చర్లపల్లి డివిజన్‌లోని కుషాయిగూడ పాత కూరగాయల మార్కెట్‌కు మంచి రోజులు రానున్నాయి. శిథిలావస్థకు చేరిన మార్కెట్‌కు కొత్త రూపం ఇచ్చేందుకు రూ.55 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో మార్కెట్‌ను అభివృద్ధి చేయనున్నారు.

కాప్రా డివిజన్‌లోని సాయిబాబా నగర్‌లోని హిందూ శ్మశాన వాటిక, ముస్లీం శ్మశాన వాటిక, క్రిష్టియన్ శ్మశాన వాటిక, ఎల్లారెడ్డి గూడ, వంపుగూడలోని హిందూ శ్మశాన వాటిక, వంపుగూడ ముస్లీం శ్మశాన వాటిక, అమ్ముగూడ శ్మశాన వాటిక లలో అభివృద్ధి పనుల కు రూ.5 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో కనీస సౌకర్యాలు లేని మరుభూముల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగి రెడ్డి ధన్పాల్ రెడ్డి,సీతా రామం రెడ్డి, అంజి రెడ్డి,రాజేందర్,డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,కాశెట్టి ప్రసాద్,విఠల్ నాయక్,పెద్ది నాగరాజు,పెద్ది శ్రీనివాస్,పాకాల రాజు,నాగ శేషు,నాగరాజు,పూర్ణ యాదవ్, మల్ల రెడ్డి,పవన్ .మార్కెట్ అధ్యక్షులు :వాకిటి శ్రీనివాస్ రెడ్డి ,రమేష్‌గౌడ్ ,ఎం రాజీ రెడ్డి,బి రవినాయక్, బి రాములునాయక్, పుట్ట రవీందర్,సూర్య కుమార్,ఏర్వ సుధాకర్,రఘు,బెల్లం కృష్ణ, డి మహేష్,పి నర్సింహ రెడ్డి,కట్ట శ్రీనివాస్, కమ్మల్లాయాదగిరి,కొడారి సందీప్,బండారి ఆంజనేయులు,ఎం కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.





# మహిళలందరికీ ఆత్మీయ భరోసా రూ.12వేలు ఇవ్వాలి

- వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

భూమిలేని వ్యవసాయ కార్మిక మహిళందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ.12వేలు ఇవ్వాలని వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి సింగారవు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చింతకాని మండల సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సింగారవు సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు 50 సంవత్సరాలకు వృద్ధావ్య పెన్షన్ రూ.6వేలు ఇవ్వాలని, ప్రస్తుత పెన్షన్ దారులకు రూ.2వేల నుంచి రూ.4వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, స్థలం లేని వారికి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి వాలని కోరారు. గ్రామాల్లో ప్రభుత్వ భూమిని గుర్తించి భూమిలేని కుటుంబాలకు భూ వంపిణీ చేయాలనీ, పేద ప్రజలందరికీ నెలకు సరివడా నిత్యావసర సరుకులు చౌకదుకాణాల ద్వారా వంపిణీ చేయాలన్నారు. 2023 ఎన్నికలలో వాగ్దానాల ద్వారా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తక్షణమే ఎన్నికల హీమీలను అమలు చేయాలని లేని వక్షంలో వ్యకాస ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ కరుణాకర్రెడ్డి ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావులకు వినతి పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో సీపీఐ చింతకాని మండల కార్యదర్శి దూసరిగోపాలరావు, సహాయ కార్యదర్శి అబ్బూరి మహేష్, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు గోగుల ఆదినారాయణ, షేక్ దస్తగిరి, పెద్ద వెంకటి, అమరయ్య, రాజేష్, నక్కనబోయిన శ్రీను, ఎన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.






# జిహెచ్ఎంసి పరిధిలో 79 వేల మొక్కలను నాటేందుకు సిద్ధమైన మాజీ సైనికులు

- మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి

నాచారం, తెలంగాణ ముచ్చట్లు:

ఉప్పల్ నియోజకవర్గం లో వన మహోత్సవంతో తెలంగాణ రాష్ట్రంలో మరింత పచ్చదనం పెరుగుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మాజీ సైనికుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నాచారం డివిజన్ లో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పరమేశ్వర్ రెడ్డి మొక్కల ను నాటి,కాలనీ వాసులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. 79 వేల మొక్కలను నాటేందుకు సిద్ధమైన మాజీ సైనికుల ను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సూచన మేరకు 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించు కొని 30 వేల మంది మాజీ సైనికులు జిహెచ్ఎంసి పరిధిలో 79 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, నాచారం డివిజన్ కాంగ్రెస్ నాయకులు, ఎస్ ఎస్ ఎస్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.







# వెల్టూర్ అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు

- ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ.. తల్లి పిల్ల క్షేమం కోసం అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భవతులు పౌష్టికాహారాన్ని తగు మోతాదులో తీసుకోవాలని సూచించారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవ పదార్థాలు తాగించకూడదని, అప్పుడే పుట్టిన బిడ్డలకు తల్లిపాల ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం తారా దేవి, అంగన్వాడి టీచర్లు యాదమ్మ, పుష్పలత, బీరమ్మ, సరోజ, ఆశ వర్కర్లు వసంత, సుగుణ, ఖజమ్మ, మమత, అంగన్వాడి విద్యార్థులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.



# నాచారంలో 80 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- కార్పొరేటర్ శాంతి సాయి జెన్

నాచారం, తెలంగాణ ముచ్చట్లు:

నాచారం డివిజన్ లో భవాని నగర్ లో వీధి నెంబర్ 3, 4, 5 లలో 41 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను. స్నేహపురి కాలనీ హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు నుండి పార్కు వరకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం .

4 లక్షల రూపాయల వ్యయంతో వి ఎస్ టి కాలనీలోని మేఫ్లవర్ అపార్ట్మెంట్ వద్ద భూగర్భ డ్రైనేజీ నిర్మాణం. నాచారం ఎర్రకుంట లోని హిందూ స్మశాన వాటికలో 30 లక్షల రూపాయల రూపాయల వ్యయంతో స్నానాల గదులు మరియు అదనపు బర్నింగ్ ఫ్లాట్ ఫామ్ నిర్మాణ పనులను. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ లు కలిసి పనులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం సతీష్, ఏఈ వినీత్, డివిజన్ నాయకులు కార్యకర్తలు మరియు కాలనీవాసులు పెద్ద అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# పలహారబండ్ల ఊరేగింపులో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్

మల్లాపూర్, తెలంగాణ ముచ్చట్లు:

మల్లాపూర్ లో బోనాల పండుగ ఉత్సవాలు ఎన్ఎస్ యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి తేజ ఆధ్వర్యంలో టీం బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అమ్మవారి పలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమాలకి గ్రేటర్ కాంగ్రేస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమాల్లో కమిటీ మెంబెర్స్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.



# పారిశ్రామిక వాడలో సర్వోమాక్స్ కంపెనీలో ప్రత్యేక పూజలో పాల్గొన్న

- టి .టి. జిల్లా కన్వీనర్ కంది కంటి అశోక్ కుమార్ గౌడ్

కుషాయిగూడ, తెలంగాణ ముచ్చట్లు:

కుషాయిగూడ పారిశ్రామిక వాడలో సర్వోమాక్స్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ లో గరికపాటి శ్రీనివాసరావు (బాలాజి శ్రీను) ఆధ్వర్యంలో జరిగిన కలియుగ ప్రత్యక్ష దైవం అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ తెలుగు దేశం పార్టీ మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా కన్వీనర్ కంది కంటి అశోక్ కుమార్ గౌడ్ .

ఈ కార్యక్రమం లో స్థానిక పారిశ్రామికవేత్తలు వాసిరెడ్డి శివప్రసాద్, నాగభూషణం (బోస్), మచ్చ అశోక్ గౌడ్, ఉప్పలపాటి మధు, ఎస్ఆర్ శ్రీను, హిందూస్తాన్ శ్రీనివాస్, వట్టికొండ మోహనరావు, బాబాయ్, విష్ణు, గరికపాటి వెంకటేష్, స్థానిక తెలుగు దేశం పార్టీ నేతలు మాజీ కౌన్సిలర్ గడ్డమిది రాములు యాదవ్, నీరు కొండ సతీష్ బాబు, కొండా జంగా రెడ్డి, ఉమాశంకర్ గౌడ్, కొండా సుజాత జంగారెడ్డి,టిక్కా ప్రకాష్ టీ యన్ యస్ యఫ్ శివానంద్, గోబేరు రమేష్,నాగరాజు,చంటి,కోటేశ్వర రావు,కిషోర్,శ్రీనివాస్,శివాజి,నాగమల్లి భాస్కర్ తదితరులు పాల్గోన్నారు.




# ఢిల్లీలో జంతర్ మంతర్ లో బీసీ గర్జనకు బయలుదేరి వెళ్లిన...

- తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

బీసీలకు 42% రిజర్వేషన్ కొరకు హైదరాబాద్ చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఢిల్లీలో జంతర్ మంతర్ లో జరుగుతున్నటువంటి బీసీ గర్జనకు బయలుదేరిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్ , తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ మరియు తెలంగాణ రాష్ట్ర నుంచి వేలాదిగా బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: పొల్దిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు క్యాష్ రివార్డు

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

ఉత్సాహంతో పనిచేసే పోలీస్ సిబ్బందిని మరింత ప్రోత్సహిస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఇటీవల జిల్లాలో గంజాయి వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో కష్టపడి పనిచేసిన టాస్క్ ఫోర్స్ పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎస్ కె. ఖాసీంఅలీ, కానిస్టేబుల్ వి.గోపి, యం.సతీష్ లను పోలీస్ కమిషనర్ అభినందించి, క్యాష్ రివార్డు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... 33 గంజాయి కేసుల్లో 120 మంది నిందుతులను అరెస్ట్ చేయడంలో,192 కేజీల గంజాయి పట్టుకోవడంలో ఈ సిబ్బంది కీలకంగా వ్యవహరించారని తెలిపారు.

ఇదే స్పూర్తితో ప్రతి ఒక్కరూ.. సమాజ రక్షణ కోసం అంకితభావంతో భాద్యతలు నిర్వహిస్తూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్, ఎస్సై సురేష్ పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న ప్రతి బిఆర్ఎస్ నాయకునీ అన్ని విధాలుగా ఆదుకుంటా

- ఎమ్మెల్యే బండారి & కార్పొరేటర్ బన్నాల

చిల్కానగర్, తెలంగాణ ముచ్చట్లు:

చిల్కానగర్ డివిజన్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి హనీఫ్ స్వల్ప అనారోగ్యంతో ఆంధ్ర మేళ సభ హాస్పిటల్లో అడ్మిట్ అయి చికిత్స నిమిత్తం డిశ్చార్జ్ అయిన ఎండి హనీఫ్ బాయ్ ని ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది,అనంతరం వారితో మాట్లాడుతూ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాల్సిందిగా తెలుపుతూ హాస్పటల్ కి ఆయన ఖర్చులు అన్నిటిని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చేటట్టు ఏర్పాటు చేస్తానని, అదే విధంగా తనకి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాల్సిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుల్లా కొండల్ రెడ్డి, ఎండి మహమూద్,ఎండి షఫీ, ఎండి గౌస్, అబ్బో బాయ్, కోకొండ జగన్, బాలేందర్, రామాంజనేయులు, జిల్లాల ప్రవీణ్, నర్సింగ్ నేత, రవీందర్ గౌడ్, మొదలగువారు పాల్గొన్నారు.



## పుట్టిన బిడ్డకు తల్లి పాలే శ్రీరామరక్ష

మద్దిగట్ల గ్రామంలో ఘనంగా తల్లిపాల వార్షికోత్సవాలు

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

పెద్దమందడి మండలంలోని మద్దిగట్ల అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో తల్లి పాల వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు.తల్లి పాల సంస్కృతినీ రక్షించుకుందాం వీటి పై మనందరి బాధ్యత అనే నినాదంతో గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు తల్లిపాల విశిష్టత గురించి అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు వెంటేనే ముర్రపాలు పట్టించాలని,తద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదుగుతారని అవగాహన కల్పించారు.తొలి గంటలోనే బిడ్డకు ఇచ్చే పాలు టీకాలతో సమానమని అన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని,ఆ తర్వాత అదనపు ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు అందించవచ్చని వారు అన్నారు. డబ్బా పాలు వద్దు తల్లి పాలే ముద్దు అనే నినాదంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రతి సం.ఆగస్టు నుండి 7 వరకు తల్లి పాల వార్షికోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. అనంతరం చిన్న పిల్లలకు బరువు ఎత్తు కొలతలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి,అంగన్వాడి ఉపాధ్యాయురాలు కే.చెన్నమ్మ, బాలమన్నెమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజు,అంగన్వాడి ఆయాలు బి.శైలజ, సరోజ ఆశ కార్యకర్తలు కళావతి,పద్మ, అరుణ్ జ్యోతి, గర్భిణీ స్త్రీలు,బాలింతలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## మౌలాలికి పోలీస్ స్టేషన్ తీసుకు రావడంలో కీలక బాధ్యత తీసుకున్న మాజీ ఎమ్మెల్యే

- మైనంపల్లి హనుమంత్

మౌలాలి, తెలంగాణ ముచ్చట్లు:

మల్కాజ్గిరి నియోజకవర్గంలోమౌలాలిలో పోలీస్ స్టేషన్ ను ఏర్పరచడంలో కీలక బాధ్యత తీసుకున్న మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ . మౌలాలి చౌరస్తా వద్ద 138 డివిజన్ ప్రెసిడెంట్ సంబరాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతల వినోద్ యాదవ్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ కృషితో పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయిందని చెప్పుకుంటూ నూతన మౌలాలి పోలీస్ స్టేషన్ భవనం కోసం మున్సిపల్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తో హనుమంతన్న మాట్లాడి మౌలాలి పరిధిలో ఉన్న వార్డు కార్యాలయాన్ని ప్రస్తుతం మౌలాలి పోలీస్ స్టేషన్ కోసం కేటాయించాలని కోరారు. ఇందుకుగాను వారు సమ్మతించి మౌలాలిలో ఉన్న కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఖాళీ స్థలంలో మౌలాలి పోలీస్ స్టేషన్ కోసం కోటిన్నర రూపాయలు నిధులు మంజూరయ్యాయని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన అనంతరం ఆగస్టు 15వ తేదీన శంకుస్థాపన చేయనున్నట్లు స్వయంగా చెప్పడం దిగింది. అభివృద్ధి కార్యక్రమాలు చేపిస్తున్న మాజీ ఎమ్మెల్యేకి మౌలాలి ప్రజలు ఎల్లవేళలా కృతజ్ఞతా భావంతో ఉంటామని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకన్న, అరుణ్, నర్సింగ్ రావు, మజార్, ఫారుక్, ఆలీ జాన్,భాస్కర్, ఎల్లం,సలీం, షకీల్, సిద్ధి, మహమూద, పాండురంగ చారి, ప్రేమ్ మల్లేష్, జగదీష్,సత్తన్న, భీమ్రావు, సందీప్, రమేష్, అత్తర్, సాయి, ఉపేందర్ రెడ్డి, కుమార్, పద్మ, కాసింబి, మరియు ఇతర కాంగ్రెస్ నేతలు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు:



హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని పెంబర్తి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం రోజున పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలో పైలట్ గ్రామమైన పెంబర్తి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు మొదలుపెట్టి 6 నెలలు అవుతుందని ఇంకా నిర్మాణ పనులు నెమ్మదిగా సాగడం సరైనది కాదన్నారు. నిర్మాణ పనులు వేగంగా సాగాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని వివిధ దశలలో ప్రభుత్వం అందిస్తున్నందున లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. బేస్మెంట్ వరకు వచ్చిన ఇండ్ల నిర్మాణ పనులు మరింత ముందుకు సాగాలని లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు నిలిపివేస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇండ్ల నిర్మాణ పనులు ముందుకు సాగకపోతే వాటిని క్యాన్సల్ చేసి తదుపరి జాబితాలోని అర్హులకు ఇందిరమ్మ ఇళ్ళను కేటాయిస్తామని అన్నారు. లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్, హసన్ పర్తి మండల తహసీల్దార్ చల్ల ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి చంద్రగిరి రవి, ఎంపీఓ కట్ల కరుణాకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ చేగుంట సరిత, ప్రత్యేక అధికారి నాగవల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,

## వ్యవసాయ కార్మికుల వినతి పత్రం

- రెవిన్యూ కేంద్రాలలో వినతి పత్రాలు
- వ్యవసాయ కార్మిక సంఘాల డిమాండ్

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:



భారతీయ కిస్తాన్ మజ్దూర్ యూనియన్ అనుబంధ సంఘం కొణిజర్ల మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల రెవిన్యూ కేంద్రాలలో ఉన్న అధికారులకు వినతి పత్రం అందించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని తెలిపారు .ఇప్పుడు వాగ్దానాలను పక్కనపెట్టి వ్యవసాయ కార్మికుల సమస్యలను గాలికి వదిలేసారని విమర్శించారు. భూమిలేని వ్యవసాయ కార్మిక మహిళలకు 12,000 ఆత్మీయ భరోసా పథకం కింద అందిస్తామని హామీ ఇచ్చారు ,కానీ జాతీయ ఉపాధి హామీ పథకం లో ఉన్న మహిళలకే ఇది ఇది వర్తిస్తుందని మెలిక పెట్టారని , ఈ నిబంధనను తొలగించి వెంటనే ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులు కూడా పెన్షన్ అందించాలని కోరారు . పెన్షన్ అందుకుంటున్న లబ్ధిదారులకు హామీ ఇచ్చిన విధంగా పెన్షన్లు పెంచాలని కోరారు. సహజంగా అసహజంగా మరణానికి గురి అయ్యే వ్యవసాయ కార్మికులకు కూడా బీమా పథకాన్ని అమలు చేయాలని అన్నారు . పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని భారతీయ కిసాన్ మజ్దూర్ పిలుపులో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పిట్టల రాంబాబు కొణిజర్ల మండల కేంద్రంలో ఉన్న డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ కొణిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు, మండల కమిటీ సభ్యులు యాస వెంకటేశ్వరరావు, గడల శ్రీనివాసరావు , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతల మల్లయ్య పెనుగొండ వెంకటి అడపా వెంకయ్య లక్ష్మయ్య కె ప్రసాద్ పాల్గొన్నారు.






## చీర్యాల గ్రామం లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక

స్పెషల్ ఆఫీసర్ ఆర్ పుష్పలత ఆధ్వర్యంలో

దమ్మాయిగూడ, తెలంగాణ ముచ్చట్లు:

దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఇచ్చిన సూచనల మేరకు,స్పెషల్ ఆఫీసర్ ఆర్ పుష్పలత ఆధ్వర్యంలో మంగళ వారం రోజు చీర్యాల గ్రామం లో చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు: డెంగ్యూ మరియు మలేరియా సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన,ఇంటింటికీ పొడి మరియు తడి వ్యర్థాల వేరు చేయడం పై అవగాహన,గృహ కంపోస్టింగ్ అవగాహన గృహ స్థాయిలో సేంద్రీయ వ్యర్థాలను కంపోస్టింగ్ చేయడం ప్రోత్సహించడం.వన మహోత్సవంలో భాగంగా మంగళవారం రోజు 19870 మొక్కలు చీర్యాల లో ఇంటింటి కి పంచడం జరిగింది.

సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ అవగాహన సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌లను నివారిం చడంపై అవగాహన మైక్ తో ర్యాలి ప్రచారాలను నిర్వహించడం.భూగర్భ మరియు ఓపెన్ నాలలు శుభ్రం చేయడం మరియు నాలాల వద్ద బ్లీచింగ్ వేయడం జరిగింది. రొడ్డు కు ఇరు ప్రక్కలో ఉన్న పిచ్చి మొక్కలు మరియు పొదలు తొలగించడం జరిగింది.

వాణిజ్య లైసెన్స్ పరిశీలన – రోజు వారీ కార్యాచరణలో భాగంగా వాణిజ్య లైసెన్సుల పరిశీలన జరిగింది. భువన్ సర్వే – ఆస్తుల సర్వే నిర్వహణ, భువన్ యాప్ ద్వారా నమోదు చేశారు.ఇతర వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఆర్ పుష్పలత మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి, డీ ఈ ఈ బాల మురళి , ఎస్. మున్సిపల్ మేనేజర్ ఏ.వెంకటేషం,పంచాయతిసెక్రటరీ .నారాయణ గౌడ్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు,వార్డు ఆఫీసర్స్ కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మరియు మున్సిపల్ కామాటి సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# వనజీవి జానమ్మకు పరామర్శ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురైన వనజీవి రామయ్య సతీమణి జానమ్మను రెడ్డిపల్లె లో వారి ఇంటి వద్ద పరామర్శించడం జరిగింది మూడవ తారీకు ఆదివారం నాడు జరిగిన శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావలసిన జానమ్మ స్వల్ప అస్వస్థతకు గురై రాలేకపోయిన కారణంగా వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని పరామర్శించి మందుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం అందించి త్వరగా కోలుకోవాలని కోరుకోవడమైనది కార్యక్రమంలో సొసైటీ గౌరవ అధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ. అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ జనరల్ సెక్రెటరీ ఇలాసాగరపు ప్రసాద్ ట్రెజరర్ కొలిచలం చిరంజీవి శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు దరిపల్లి కిరణ్ ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్ కార్యవర్గ సభ్యులు శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ బాధ్యులు కాంపాటి హనుమంతరావు గుమ్మడిల్లి సైదారావు కొత్తపల్లి సర్వయ్య రాచర్ల రాజు పోరళ్ళ కృష్ణ శెషి తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ ఫుడ్స్ యూనియన్ అధ్యక్షుడిగా జనక్ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక

**నాచారం,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ ఫుడ్స్ కార్మిక యూనియన్ ఎన్నికల్లో అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర కనిసవేతనాల మండలి చైర్మెన్ ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫుడ్స్ టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం లో అధ్యక్షుడు జనక్ ప్రసాద్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుధర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఎండి దస్తగిరి, శేఖర్ రెడ్డి, బిఎంఎస్ మల్లారెడ్డి, ఈ. నరసింహ, యూ. కృష్ణారెడ్డి ఎం. రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి

- సీజన వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని మౌలిక సదుపాయాలతో పాటు తగిన వైద్య సిబ్బంది ఉన్నందున ప్రసవాల సంఖ్య పెంచే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సురక్షితమైన ప్రసవాలు చేస్తారన్న విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించి నమ్మకాన్ని పొందాలని సూచించారు.మంగళవారం కలెక్టర్ పెద్ద మందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ సందర్శించారు.ఆసుపత్రిలో గర్భిణుల ఈ.డి.డి. రిజిస్టరు, ప్రసవాల నమోదు రిజిస్టరు, రక్త పరీక్షల రిజిస్టరు ను పరిశీలించారు. గత నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్ని ప్రసవాలు జరిగాయి, ప్రైవేట్ ఆసుపత్రులలో ఎన్ని జరిగాయి అనే వివరాలు రిజిస్టరులో తనిఖీ చేశారు. జులై నెలలో ప్రాథమిక



ఆరోగ్య కేంద్రంలో కేవలం ఒకే ఒక డెలివరీ జరిగినట్లు తెలుసుకున్న కలెక్టర్ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆదేశించారు.ఆరోగ్య కేంద్రంలో ఉన్న వసతులు, సిబ్బంది పై మహిళలకు అవగాహన కల్పించి వారి నమ్మకాన్ని పొందాలని సూచించారు.ఆసుపత్రికి వచ్చి రోగుల ఓ.పి రిజిస్టరు ను పరిశీలించారు. జ్వరం, దగ్గు, ఒళ్ళు నొప్పులతో వచ్చే రోగులకు రక్త పరీక్షలు తప్పకుండా నిర్వహించాలని సూచించారు. మండలంలో నమోదు అయిన డెంగ్యూ, మలేరియా కేసులపై ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, నిలువ నీరు ఉంచకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడైనా డెంగ్యూ కేసులు నమోదు అయితే వెంటనే సోర్స్ గుర్తించి తొలగించాలని సూచించారు. చుట్టుపక్కల ఉన్న ఇళ్లలో రక్త నమూనాలు తీసుకొని పరీక్షలు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రికి జ్వరము , జలుబు, ఒళ్ళనొప్పుల తో వచ్చే రోగులందరికీ రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఎవరికైన ర్యాట్ పరీక్షలో పాజిటివ్ వస్తె వెంటనే ఎలిజా పరీక్ష చేసేందుకు టి హబ్ కు పంపించాలని ఆదేశించారు. కుక్క కాటు, పాము కాటు కు సంబంధించిన మందులు నిల్వలు పెట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, పెద్దమందడి తహసీల్దార్ సరస్వతి, ప్రోగ్రాం ఆఫీసర్ డా. మంజుల, మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనుల హక్కులు, గిరిజనుల చట్టాలపై అవగాహన సదస్సు

- వనపర్తి సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలంలోని ముందరి తండా లో మంగళవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గిరిజనులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి రజని మాట్లాడుతూ.. నాల్స గిరిజన హక్కుల పరిరక్షణ మరియు అమలు పథకం, 2015 గురించి తెలియజేశారు. అదేవిధంగా గిరిజనుల హక్కుల గురించి మరియు గిరిజనుల చట్టాల గురించి వివరించారు. మరియు గిరిజనుల అందరికీ కూడా సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందిస్తామని తెలియజేశారు. ఉచిత




న్యాయ సలహాలు గురించి 15100 టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, అడ్వకేట్స్ నందిమల్ల త్రినాథ్ రాహుల్ రాథోడ్ పారా లీగల్ వాలంటీర్లు అహ్మద్, రవీందర్, శివ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సుచిత్ర పాల్గొన్నారు. అదేవిధంగా జంగమ పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ.. పోక్సో యాక్ట్, బాల్యవివాహాల నిషేధ చట్టం మరియు మోటార్ వెహికల్ యాక్ట్ గురించి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, అడ్వకేట్స్ నందిమల్ల త్రినాథ్ రాహుల్ రాథోడ్, పారా లీగల్ వాలంటీర్లు అహ్మద్, రవీందర్, శివ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు మంజులత. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వినమ్ర వ్యక్తిత్వం స్వేచ్ఛా కళాతత్త్వం

మాదిరాజు రంగారావు గారు తెలుగులో, సంస్కృతంలో గొప్ప పండితులు, కవితారాధకులు, కవి, సాహిత్య విమర్శకులు. పిన్న వయస్సులోనే డాక్టరేట్ తీసుకున్న ప్రజ్ఞాశాలి. అధ్యాపక వృత్తిలో వారు అధిరోహించని ఉన్నత శిఖరాలు లేవు. సీనియర్ ప్రొఫెసర్‌గా, డీన్‌గా ప్రసిద్ధులు. మృదుస్వభావి, వినయశీలి, పూర్వభాషి, బహుగ్రంథకర్త.

రంగారావు గారి విషయంలో ఇది ప్రత్యక్షర సత్యం. నిజాయితీతో ఇచ్చే కాంప్లిమెంట్‌ను కూడా పట్టించుకోని వినయ భూషణులు ఆయన. మెచ్చుకోబోతే దారి మళ్ళిస్తారు! 'లైమ్‌లైట్'లో ఉండడానికి ఏ మాత్రం ఇష్టపడని పెద్ద మనిషి. కొన్ని రోజులు విశ్వనాథవారి ఇంట్లో ఉండి శిష్యుడిగా కవితా కళ రహస్యాలను ఆకళింపు చేసుకున్న భాగ్యశాలి మాదిరాజు రంగారావు. అయినా తన గ్రంథాన్నొకదాన్ని శ్రీశ్రీకి అంకితమిచ్చిన సమ్యక్‌దృష్టి కలిగినవారు. తన పని తాను చేసుకుంటూ పోయినవారు, రాసుకుంటూ పోయినవారు.. తపస్సు చేసుకుంటూ పోయినట్లు. అది ఆయన మనోధర్మం. లోకం పొగడుతుందో, తెగుడుతుందో పట్టించుకోని వైరాగ్యం కలిగిన మనిషి.

సాహిత్యం సమాజ హితం కోరేదై వుండాలన్నది రంగారావు నిశ్చితాభిప్రాయం. ఛందోబద్ధమైన పద్యం, గేయం ఉండనే ఉన్నవి. వాటి పట్ల వారికి గౌరవమూ ఉన్నది. కానీ వారు అభిమానించే కవితారూపం ''స్వేచ్ఛా కవిత్వం''. వచన కవిత్వమని బహుళ ప్రచారంలో ఉన్నదానిని వారు స్వేచ్ఛా కవిత్వమని సంభావిస్తారు. ప్రజాస్వామ్య సామ్యవాద యుగంలో ఉన్న మనకు తగినది ఈ స్వేచ్ఛా కవిత్వమేనని వారు గాఢంగా విశ్వసిస్తారు. కొన్ని పదుల సంవత్సరాల నుంచి నెలకు ఒక స్వేచ్ఛా కవిత్వ గ్రంథాన్ని రాస్తున్నారు, ప్రచురిస్తున్నారు. నన్ను అభిమానించి నాకు పంపుతున్నారు. స్వేచ్ఛా కవిత్వాన్ని గురించి ఆయన ఇలా అంటారు: ''ఎందరు కవులు వచ్చినా ఇంకా మరొకరికి చోటు లభిస్తూనే వుంటుంది. ఇదీ దీని మహనీయత.'' అంటే పుష్పక విమానం లాగ అన్నమాట. ఇంకా అంటారు ''జీవనయాన కవిత్వంలో ఒక పొర (లేయర్) భావమయం, ఊహానవం,




కొంత కల్పన ఎక్కువగా యాదార్థ్యంతో కూడినది. రెండో పొర అనుభవ సుందరమైంది. అనుభవ స్పందనలతో ఆవిష్కృతమైంది. మూడోది దార్శనికత చేత ఆయువు పట్టుగా ఏర్పడిరది. చివరిది నాల్గవది దివ్యత, భవ్యత చేత కళాత్మకతను కలిగింది.'' ఇలా కవిత్వతత్త్వాన్ని సిద్ధాంతీకరించగలిగిన గొప్ప మేధావి, విమర్శకులు రంగారావు. పగలనక, రాత్రనక వెల్లివిరిసే ప్రకృతి సౌందర్యాన్ని ఎంత చక్కగా కవిత్వీకరించారో చూడండి: ''రాత్రి అయితే పదహారు చంద్రకళలు/ పగలయితేనో శతసహస్ర కిరణ పంక్తులు'' జీవన సౌందర్యాన్ని వారు ఆవిష్కరించే తీరే వేరు...

'ఆకుపచ్చని భాగ్యం సమృద్ధికి సంకేతం/ ఎరుపురంగు పరివర్తన తైజస చిహ్నం/ వివిధ వర్ణసమాహితం ఈ అనుభవం.'' రంగారావు గారు జాన్ డోన్ వలె మెటాఫిజికల్ పొయెట్. జీవన సత్యాలను, లక్షణాలను సిద్ధాంతీకరిస్తున్నట్లు ఆయన కవిత సాగుతుంది. ''ఈ చరిత్ర నిర్మాణంలో మనిషిది ప్రధాన భాగస్వామ్యం/ భాగ్యస్థితకు సమాజ పరిణామంలో స్థాయి బహుముఖ్యం''. వీటిని అర్థం చేసుకొని ఆనందించడానికి ఎంతటి పరిణతి కావాలి? అంచేతే నేను దీనిని 'మెటాఫిజికల్ పొయెట్రీ' అంటున్నాను. కవితలనిండా కాన్‌సెప్ట్స్. ఇన్సిడెంట్స్ తక్కువ. వాటిని అందంగా చెప్పడం వారి ప్రత్యేకత.

''మనసులో బాధ, కనులలో నీరు/ తూకంలో దేని బరువు దానిదే'' జీవితాన్ని వీడని దుఃఖాన్ని ఎంత మన హృదయాలు ఆర్ద్రమయేట్లు చెప్పినారు! గుండెల్ని పిండే జీవన సత్యమిది. మాదిరాజు రంగారావు గారి ప్రతి పంక్తీ ఏదో ఒక విషయ నిర్వచనమే. ప్రతి పంక్తీ అందమైన నిర్వచన క్లుప్తతతో, ఆలోచనాంశాలతో మన మేధస్సును, హృదయాన్ని ఆకట్టుకునేదే. ఆయన పదాలలోని శబ్దం, అర్థం భవిష్యవాణిలా ప్రతిధ్వనిస్తుంది. ఈ క్రింది పంక్తుల్లోని ప్రొఫెటింగ్ రింగ్ విందాం: ''రవి చండతను వానను అదుపులో పెట్టేను మనిషి/ కవితకు నవత ప్రతీకమై కళాకృతి నిచ్చేను''/ ''రాజకీయ క్రియా చరణపర్వంలో/ కలహ సమర చర్యలతో రోబోట్ ప్రవేశం'' అయినా/ ''ఇది నవయుగాలోకనం, సృజన జగం/ అక్షరతేజంతో వెలిగేను నవభవం./ ఆశారేఖలు శుభనవయుగారంభానికి/ సూచికలై ఫలిస్తాయి రంగారావుగారు మంచి విమర్శకులు. సాహిత్య విమర్శను బయోగ్రాఫికల్, హిస్టారికల్ పరిశీలనకు పరిమితం చేయకుండా సూత్రబద్ధమైన సిద్ధాంతచర్చ చేయగలరు. మూలాలకు వెళ్లి విషయస్థితిని సిద్ధాంతీకరించగలరు. అది నిజమైన విమర్శ. దీనికి సునిశితమైన మేధస్సు కావాలి. కవితా రచనకు సౌందర్య విలసితమైన సృజనాత్మకశక్తిలాగా. ఈ రెండూ రావుగారికున్నవి. కొద్దిరోజుల క్రితం వెల్చాల కొండలరావు నిర్వహించిన రంగారావుగారి సంస్మరణ సభలో వారి పిల్లలను చూశాను. ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు. అందరూ నాన్నగారి వినయాన్ని పుణికి పుచ్చుకున్నవారు, విద్యాధికులు. నాన్నగారి స్మృత్యర్థం ప్రతి ఏటా తెలుగు, సంస్కృతంలో విశిష్ట సేవలందించిన వారికి పెద్ద మొత్తంలో అవార్డులను కొండలరావుగారి విశ్వనాథ సాహిత్యపీఠం నిర్వహణ క్రింద ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి అందిస్తామని రంగారావుగారి పిల్లలు ఆ సమావేశంలో ప్రకటించారు. అంతటి తండ్రికి వారు పిల్లలవడం వారి అదృష్టం. అంతటి మంచి పిల్లలు కలగడం రంగారావుగారి అదృష్టం.

# జలహక్కులపై ఉమ్మడి కుట్రలు

అరువై ఏండ్ల పాటు ఉమ్మడి పాలకులు నీళ్లు ఇవ్వకనే తెలంగాణ వాకిలి పొక్కిలైంది. తలాపున పారే కృష్ణా, గోదావరి నీళ్లు తెలంగాణ బీళ్లను తడపకుండా, ఈ గడ్డపై నిలవకుండా.. పడ్డ చినుకు పడ్డట్టుగా తరలించుకుపోయిన కుట్రల ఫలితంగానే తెలంగాణ వలసబాట పట్టింది. కరువుకు.. రైతన్నల ఆత్మహత్యలకు నెలవైంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల్లో నదీజలాల హక్కులు ప్రధానంగా నిలిచాయి. ఉద్యమనేత కేసీఆర్ సారథ్యంలో సీమాంధ్ర పాలకుల జల కుట్రలను బట్టబయలు చేసి, కాలరాయబడిన హక్కులను అవిశ్రాంత పోరాటంతో తెలంగాణ తిరిగి సాధించుకున్నది. చెరువుల పూడిక తీసుకున్నది. మూలకుపడ్డ ప్రాజెక్టులను పట్టాలెక్కించింది. కృష్ణమ్మ, గోదారమ్మను ఒడిసిపట్టింది. మొత్తంగా పదేండ్ల స్వరాష్ట్రంలో జల ఫలాలను తెలంగాణ పల్లె అనుభవించింది. నీటి వాటాలను పూర్తిగా వినియోగించుకునే ప్రణాళికలను సిద్ధం చేసుకున్నది. రాష్ట్రం ప్రగతిపథంలో పరుగులు తీస్తున్న వేళ మళ్లీ ఇప్పుడు ఉమ్మడి కుట్రలకు తెరలేచింది. తెలంగాణ జల హక్కులను కబళించే పన్నాగాలకు పదునెక్కింది. దాని పేరే పోలవరంబనకచర్ల లింక్ ప్రాజెక్టు. సూత్రధారి ఏపీ సీఎం చంద్రబాబు, పాత్రధారి కేంద్రంలోని బీజేపీ. ప్రేక్షకుడు రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు సారథి రేవంత్‌రెడ్డి. 'ఏపీ అన్నింటికన్న దిగువనున్న రాష్ట్రం. ఏటా సముద్రంలోకి 3 వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయి. అందులో నుంచి 200 టీఎంసీల వరద జలాలనే బనకచర్లకు మళ్లించి రాయలసీమకు అందిస్తాం.' ఇదీ ఏపీ చెప్తున్న మాట. కానీ, వరద ఎక్కడి నుంచి వస్తున్నది? ఎందుకు పోతున్నది? మళ్లింపు వల్ల వచ్చే నష్టమేంటి? అన్నవే అసలు ప్రశ్నలు. మొదటగా వరద ఎక్కడిదో తెలుసుకుందాం. బచావత్ ట్రిబ్యునల్ గోదావరి బేసిన్‌ను 12 సబ్‌బేసిన్లుగా విభజించింది. ఆ తర్వాత 75 శాతం డిపెండబులిటీ అంటే కనీసం నాలుగేండ్లలో మూడేండ్ల పాటు కచ్చితంగా వచ్చే వరద ప్రవాహాలు. ఆ ప్రకారం గోదావరిలో ఏటా ఎంత నీరు అందుబాటులో ఉంటుందో లెక్కగట్టింది. ఆ జలాలన్నింటినీ బేసిన్‌లోని ఉమ్మడి ఏపీతో పాటు, పూర్వ మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, కర్ణాటక రాష్ట్రాలకు వాటి వాటి పరీవాహక ప్రాంతం ఆధారంగా పంపిణీ చేసింది. 2023లో సీడబ్ల్యూసీ (కేంద్ర జలసంఘం) గోదావరిలో ఎంత నీరుందనే దానిపై అధ్యయనం చేసింది. ఆ గణాంకాలు తేల్చిందేమంటే 75 శాతం డిపెండబులిటీపై గోదావరిలో నీటిలభ్యత 3,396.9 టీఎంసీలు.



50 ఏండ్ల సగటు నీటి లభ్యత 4,535.1 టీఎంసీలు. ఈ లెక్కన మిగులుతున్నది 1138.2 టీఎంసీలు. వాస్తవంగా ఇది మిగులు కాదు. ఇవి బేసిన్‌లోని రాష్ట్రాలు వినియోగించుకోని నికరజలాలే. ఉమ్మడి ఏపీకి ట్రిబ్యునల్ 1,486 టీఎంసీలను కేటాయించింది. అందులో తెలంగాణ వాటా 968 టీఎంసీలు, ఏపీ వాటా 531 టీఎంసీలు. అయితే, రాష్ట్ర ఏర్పాటు నాటికీ తెలంగాణ తన వాటాలో కనీసం 200 టీఎంసీలను కూడా వినియోగించుకోని దుస్థితి. అలాగే ఛత్తీస్‌గఢ్ కూడా తన వాటా 400 టీఎంసీలను ఇప్పటికీ వినియోగించుకోవడం లేదు. మహారాష్ట్ర కూడా అంతే. అందుకే గోదావరిలో వరద కనిపిస్తున్నది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ నీటి నిల్వ సామర్థ్యం పెంచుకున్నది. కాళేశ్వరం ద్వారానే 141 టీఎంసీల రిజర్వ్ కెపాసిటీ పెరుగగా, 400 టీఎంసీలకు పైగా వినియోగించుకునే వ్యవస్థలను ఏర్పాటుచేసుకుంది. ఇవికాకుండా సమ్మక్కసాగర్ 44, సీతమ్మసాగర్ 67 టీఎంసీలు మొత్తంగా నికర వాటాలో 824 టీఎంసీలను వినియోగించుకునేలా ప్రణాళికలను సిద్ధం చేసింది. భవిష్యత్తు అవసరాల కోసం ఒక 144 టీఎంసీలను రిజర్వ్ చేసి పెట్టుకున్నది. ఛత్తీస్‌గఢ్ కూడా ఇటీవల సుబోధ్‌ఘాట్ ద్వారా 90 టీఎంసీలు, మహానదిఇంద్రావతి లింక్ ద్వారా 150 టీఎంసీలను వినియోగించుకునేలా ప్రాజెక్టులను రూపకల్పన చేసుకున్నది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ ప్రాజెక్టులన్నింటి ద్వారా నీటి వినియోగం పెరిగితే ఆ మేరకు జలాలు దిగువకు పోవన్నది కండ్లముందు కనబడుతున్న సత్యం. వరద మాటున ఏపీ జలాల వినియోగానికి అంగీకరిస్తే తెలంగాణకే కాదు, బేసిన్‌లోని అన్ని రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీనే కండ్లముందు కనబడుతున్న సజీవ సాక్ష్యం. రేపటి రోజున బనకచర్ల కూడా మరో పోతిరెడ్డిపాడులా మారుతుంది. బనకచర్ల ద్వారా ఒక్క గోదావరినే కాదు, కృష్ణా జలాలను కబళించేందుకు ఏపీ ప్రణాళికను సిద్ధం చేసుకున్నది. సాగర్ కుడికాలువ 80 కిమీ వద్ద బొల్లాపల్లి రిజర్వాయర్‌ను కట్టనున్నది. బనకచర్ల ద్వారా ఇటు గోదావరి, అటు కృష్ణా జలాలు తెలంగాణకు దక్కకుండా పోయే ప్రమాదం ఉన్నది. అదీగాక ఏపీ ఇప్పటికే గోదావరి ట్రిబ్యునల్ కోసం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

# శాటిలైట్ టోల్ వసూలుపై రాజ్యసభలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన..!



దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై శాటిలైట్ ఆధారిత టోల్ వసూలు విధానాన్ని అమలు చేయడానికి ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ సాంకేతిక కమిటీ సెక్యూరిటీ, ప్రైవసీ అంశాలపై మరింత చర్చించాలని సిఫారసు చేసిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రాజ్యసభకు తెలిపారు. ఏఎన్‌పీఆర్ టెక్నాలజీ ఆధారంగా ఫాస్టాగ్ వ్యవస్థను కారిడార్లు, కొన్ని నిర్దిష్ట ప్రాంతాల్లో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఏ నేషనల్ హైవేపై ఇప్పటి వరకు శాటిలైట్ ఆధారిత టోల్ ట్యాక్స్ వ్యవస్థ పని చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ సాంకేతికతను అమలు చేసేందుకు ప్రభుత్వం ఓ ప్రణాళికపై పని చేస్తోందన్నారు. తద్వారా టోల్ వసూలు వ్యవస్థను మరింత పారదర్శకంగా చేయవచ్చని.. ఈ వ్యవస్థ ప్రస్తుత ఫాస్‌ట్యాగ్ కంటే ప్రయాణాన్ని వేగంగా, సౌకర్యవంతంగా చేస్తుందని పేర్కొన్నారు. టోల్ వసూలును మరింత సమర్థవంతంగా, ఇబ్బంది లేకుండా చేయడానికి ప్రభుత్వం మల్టిపుల్ లేన్ ఫ్రీ ఫ్లో ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్ వసూలు వ్యవస్థను అమలు చేయాలని నిర్ణయించిందని గడ్కరీ చెప్పారు. ఈ వ్యవస్థలో ఏ టోల్ ప్లాజా వద్ద కూడా వాహనాలు ఆగాల్సిన అవసరం లేదని.. వేగాన్ని కూడా తగ్గించాల్సిన అవసరం ఉండదన్నారు. ఫాస్టాగ్‌తో పాటు ఈ కొత్త వ్యవస్థను కొన్ని ఎంపిక చేసిన భాగాల్లో అప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారన్నారు. ఆయా మార్గాల వెంట వెళ్లే వారు తమ వాహనాలు ఆపకుండానే టోల్‌ను చెల్లించగలుగుతారన్నారు. ఈ టెక్నాలజీపై ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ పరిశ్రమ, విద్యాసంస్థల నిపుణులు, భద్రత, గోప్యతా కార్యకలాపాలకు సంబంధించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ వ్యవస్థపై మరిన్ని చర్చలు జరపాల్సిన అవసరం ఉందని చెప్పిందని గడ్కరీ తెలిపారు. ఇందు కోసం ప్రభుత్వం రిక్వెస్ట్ ఆఫ్ ప్రపోజల్‌ని ఆహ్వానించిందని.. త్వరలోనే అమలు చేసే ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందన్నారు. ఇదిలా ఉండగా.. కేంద్రం కొత్తగా ఫాస్టాగ్ వార్షిక ప్లాన్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు పూర్తి చేసేందుకు. ఈ పాస్ ఆగస్టు 15 నుంచి దేశవ్యాప్తంగా అందుబాటులోకి వస్తుంది. ప్రయాణికులు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ నుంచి కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంది. ఈ పాస్ ఏడాది, 200 టోల్ లావాదేవీల్లో ఏది ముందయితే అది చెల్లుబాటవుతుంది. ఈ పాస్ ప్రయాణికుల ఖర్చులను తగ్గిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. ఈ సౌకర్యం ప్రైవేట్ ప్రయాణీకుల వాహనాలకు మాత్రమే అందుబాటులో ఉండనున్నది.

# ఐదేళ్లలో అత్యధిక రాబడిని ఇచ్చిన టాప్ 3 మ్యూచువల్ ఫండ్స్




అనేక మంది కూడా వారి డబ్బు వేగంగా పెరగాలని ఆశిస్తారు. అదే కోరికతో మ్యూచువల్ ఫండ్స్ వైపు ఆసక్తి చూపిస్తారు. అలాంటి వారికి ఉపయోగపడే టాప్ 3 మ్యూచువల్ ఫండ్స్ గురించి ఇక్కడ చూద్దాం. మనలో చాలా మంది మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడానికి ప్రధాన కారణం డబ్బు త్వరగా పెరగాలని కోరుకోవడమే. ఒత్తిడి లేకుండా లాభాలు వచ్చేలా ఉండాలని భావిస్తుంటారు. కానీ అనేక మందికి కూడా ఎలాంటి ఫండ్లలో ఇన్వెస్ట్ చేయాలనే విషయాలు తెలియవు. అయితే అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా జూలై 31, 2025 డేటా ప్రకారం, గత ఐదేళ్లలో మంచి రాబడి ఇచ్చిన టాప్ మ్యూచువల్ ఫండ్స్ గురించి ఇక్కడ తెలుసుకుందాం.

1. స్మాల్ క్యాప్ క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్
ఒకవేళ మీరు భారీ రాబడితోపాటు మార్కెట్‌లో హెచ్చుతగ్గులను తట్టుకోగలిగితే ఈ ఫండ్ మీకు సరిపోతుంది. గత ఐదేళ్లలో ఈ ఫండ్ ఏకంగా 40.17% వార్షిక రాబడిని ఇచ్చింది. దీని బెంచ్‌మార్క్ అదే కాలంలో 32.74% ఇచ్చింది. అంటే, ఈ ఫండ్ తన బెంచ్‌మార్క్‌ను దాటి అద్భుతంగా పని చేసింది. కానీ స్మాల్ క్యాప్ ఫండ్స్ చాలా రిస్క్‌తో కూడుకున్నవనే విషయం గుర్తుంచుకోవాలి. కాబట్టి ఈ ఫండ్ ఎంచుకునేవారు దీర్ఘకాలిక దృష్టితో ఉండాలి.

2. మిడ్ క్యాప్ మోతీలాల్ ఓస్వాల్ మిడ్‌క్యాప్ ఫండ్
మిడ్ క్యాప్ ఫండ్స్ అంటే కొంత మందికి అంత ఆకర్షణగా కనిపించకపోవచ్చు. కానీ మోతీలాల్ ఓస్వాల్ మిడ్‌క్యాప్ ఫండ్ గత ఐదేళ్లలో సంవత్సరానికి 36.52% రాబడిని ఇచ్చింది. దీని బెంచ్‌మార్క్ 30.42% ఇచ్చింది. అంటే, ఈ ఫండ్ తన బెంచ్‌మార్క్‌ను దాటేసింది. స్మాల్ క్యాప్స్ కంటే దీనిలో కూడా కొంచెం రిస్క్ తక్కువగా ఉంటుంది.

3. లార్జ్ క్యాప్ నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్
లార్జ్ క్యాప్ ఫండ్స్‌ను సాధారణంగా సురక్షితమైన పెట్టుబడిగా చూస్తారు. ఎందుకంటే, ఇవి రిలయన్స్, టీసీఎస్, ఇన్ఫోసిస్ లాంటి పెద్ద, బలమైన కంపెనీల్లో పెట్టుబడులు చేస్తాయి. ఈ ఫండ్ గత ఐదేళ్లలో సంవత్సరానికి 26.21% రాబడిని ఇచ్చింది. దీని బెంచ్‌మార్క్ 19.94% ఇవ్వడం విశేషం. కాబట్టి, మీరు స్థిరమైన రాబడి కావాలని చూస్తూ, ఎక్కువ రిస్క్ వద్దనుకుంటే ఈ ఫండ్ బెటర్. అయినా, దీన్ని కూడా రిస్క్‌తో కూడినదిగా గుర్తించింది. ఎందుకంటే ఇది ఈక్విటీ ఫండ్.

ఏ ఫండ్ ఎంచుకోవాలి..? : కొందరు భారీ లాభాల కోసం రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా ఉంటారు. మరికొందరు స్థిరమైన రాబడి కోసం చూస్తారు. ఈ మూడు ఫండ్స్ గత ఐదేళ్లలో తమ రాబడులను నిలబెట్టుకున్నాయి. కానీ, మీరు మీ సౌకర్యం, రిస్క్ తీసుకునే స్థాయి ఆధారంగా ఫండ్ ఎంచుకోవాలి.




# ఐదేళ్లలో రూ.7.08లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేత..! లోక్‌సభలో గణాంకాలను వెల్లడిరచిన మంత్రి..!

202425 ఆర్థిక సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల్లో దాదాపు రూ.7.08లక్షల కోట్ల పన్ను ఎగవేతను కేంద్ర జీఎస్టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారు. ఇందులో దాదాపు రూ.1.79లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసాలు ఉన్నాయని కేంద్రం తెలిపింది. ఆర్థిక సహాయ మంత్రి పంక్ చౌదరి లోక్‌సభలో వివరాలను వెల్లడిరచారు. డేటా ప్రకారం.. 202425 ఆర్థిక సంవత్సరంలోనే రూ.2.23 లక్షలకోట్లకుపైగా జీఎస్టీ ఎగవేతను సీజీఎస్‌టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారని, 2025 ఆర్థిక సంవత్సరంలో 30,056 జీఎస్టీ ఎగవేత కేసులను గుర్తించినట్లు ప్రభుత్వం లోక్‌సభకు తెలిపింది. ఇందులో సగానికిపైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించినవే ఉన్నాయని పేర్కొంది. ఈ కేసుల్లో రూ.58,772 కోట్ల పన్ను ఎగవేత జరిగిందని.. 202324 ఆర్థిక సంవత్సరంలో రూ.2.30 లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేత, 2023 ఆర్థిక సంవత్సరంలో దాదాపుగా రూ.1.32లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేతను గుర్తించారని, 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.73,238కోట్లు, 2021 ఆర్థిక సంవత్సరంలో రూ.49,384 కోట్ల జీఎస్టీ ఎగవేత జరిగిందని అధికారులు గుర్తించారు. గడిచిన ఐదేళ్లలో సీజీఎస్టీ ఫీల్డ్ అధికారులు రూ.91,370 కేసుల్లో దాదాపు రూ.7.08 లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేతను అధికారులు గుర్తించారన్నారు. ఈక ఆలంలో స్వచ్ఛంద డిపాజిట్ల ద్వారా వసూలు చేసిన పన్నులు రూ.1.29 లక్షల కోట్లకుపైగా ఉన్నాయి. 2021 ఆర్థిక సంవత్సరం నుంచి 2025 ఆర్థిక సంవత్సరం మధ్య 44,938 కేసుల్లో దాదాపు రూ.1.79 లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పన్ను ఎగవేత వేసినట్లు కేంద్రం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం, జీఎస్టీఎన్ పన్ను ఎగువేతను నివారించేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి చౌదరి లోక్‌సభలో తెలిపారు. ఈఇన్వాయిస్ ద్వారా డిజిటలైజేషన్, జీఎస్టీ రివ్యూ తదితర చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే చర్యలన్నీ పన్ను ఎగవేతదారులను పట్టుకోవడంలో సహాయపడుతాయని చౌదరి లోక్‌సభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. సవరించిన అంచనాలతో పోలిస్తే వాస్తవ నికర కేంద్ర జీఎస్టీ వసూళ్లపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. 202425 ఆర్థిక సంవత్సరంలో నికర సీజీఎస్టీ వసూళ్లు సవరించిన అంచనాలలో 96.7 శాతమని చౌదరి అన్నారు. నికర సీజీఎస్టీలో సీజీఎస్టీ, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ, పరిహార సెస్ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. 2025 ఆర్థిక సంవత్సరంలో వాస్తవ వసూళ్లు రూ.10.26 లక్షల కోట్లకుపైగా ఉండగా, సవరించిన అంచనాలు దాదాపు రూ.10.62 లక్షల కోట్లు. 2024 ఆర్థిక సంవత్సరంలో నికర సీజీఎస్టీ వసూళ్లు రూ.9.57 లక్షల కోట్లకుపైగా ఉన్నాయి. సవరించిన అంచనాలు రూ.9.56 లక్షల కోట్లలో 100.1శాతం.

# అనిల్ అంబానీ కేసులో ఈడీ దూకుడు.. బ్యాంకులకు ఈడీ లేఖలు




బ్యాంకులకు రుణాల ఎగవేత కేసుల్లో రిలయన్స్‌గ్రూపు చైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే ఆయనను ఆగస్టు 5న విచారణకు రావాల్సిందిగా ఆదేశించిన ఈడీ.. రూ. 3 వేల కోట్ల రుణ మోసం కేసులో లుకౌట్ నోటీసులు కూడా జారీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా అనిల్ అంబానీ కంపెనీలకు రుణాలు ఇచ్చిన బ్యాంకులకు ఈడీ లేఖ రాసింది. రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్‌కు రుణాలు ఇచ్చిన 1213 ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులకు ఈడీ తాజాగా లేఖలు రాసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యూకో, పంజాబ్, సింధ్ బ్యాంక్‌ల నుంచి రుణాల ఎగవేతకు సంబంధించిన వివరాలను తమకు ఇవ్వాలని కోరినట్లు సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి. మరోవైపు ఈ రుణాలకు సంబంధించి కొంత మంది బ్యాంకు అధికారులను కూడా ఈడీ పశ్నించే అవకాశం ఉందని తెలిసింది. కాగా, 2017 నుంచి 2019 వరకు ఎస్ బ్యాంక్ నుంచి తీసుకున్న రూ.3 వేల కోట్ల రుణాలను అక్రమంగా దారి మళ్లించారనే ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేపట్టిన విషయం తెలిసిందే. గ్రూపు కంపెనీలకు రుణాలు ఇవ్వడానికి ముందు బ్యాంక్ ప్రమోటర్లతో సంబంధం ఉన్న సంస్థలకు నిధులు బదిలీ అయ్యాయని ఈడీ అధికారులు గుర్తించారు. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు సంబంధించిన విషయాలను ఈడీతో అధికారులు పంచుకున్నారు. 201718 ఆర్థిక సంవత్సరంలో రూ.3,742.60 కోట్లుగా ఉన్న కార్పొరేట్ రుణ వితరణ ఆ మరుసటి ఏడాదికిగాను రూ.8,670 కోట్లకు పెరిగింది. రుణ ఎగవేతకు సంబంధించి అనిల్ అంబానీకి సంబంధించిన కంపెనీలో సోదాలు నిర్వహించిన ఈడీ అధికారులు.. పలు కీలక డాక్యుమెంట్లు, కంప్యూటర్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వీటిని పరిశీలించిన దర్యాప్తు అధికారులు.. అనిల్ అంబానీకి సమన్లు పంపారు. ఈ నెల 5న న్యూఢల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో చారణకు హాజరుకావాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఈడీ విచారణ నుంచి తప్పించుకునే అవకాశం లేకుండా ఉండేందుకు లుకౌట్ నోటీసులు కూడా జారీ చేసింది.

# ఎల్‌టీఐమైండ్‌ట్రీ చేతికి పాన్ 2.0 ప్రాజెక్టు




పాన్ 2.0 ప్రాజెక్టు అమలుకు ఐటీ సంస్థ ఎల్‌టీఐమైండ్‌ట్రీ లిమిటెడ్‌ను ఆదాయ పన్ను (ఐటీ) శాఖ ఎంపిక చేసింది. వచ్చే ఏడాది ఇది అందుబాటులోకి రావచ్చని సోమవారం ఓ అధికారి తెలిపారు. 18 నెలల సమయం పట్టవచ్చన్నారు. ఇక ప్రాజెక్ట్ డిజైన్, డెవలప్‌మెంట్, అమలు, కార్యకలాపాలు, నిర్వహణను ఎల్‌టీఐమైండ్‌ట్రీ చూసుకోనున్నది. కాగా, పాన్/టాన్‌కు సంబంధించిన అంశాలన్నింటినీ సమగ్ర రీతిలో పర్యవేక్షించడానికి ఈ 2.0 ప్రాజెక్టులో లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో అలాట్‌మెంట్, అప్‌డేట్స్/కరెక్షన్స్, ఆధార్‌పాన్ లింకింగ్, రీఇష్యూయెన్స్ రిక్వెస్ట్స్, ఆన్‌లైన్ పాన్ వ్యాలిడేషన్ వంటివన్నింటినీ ఒకే వేదికపై పరిశీలించి పరిష్కరించనున్నారు. ప్రస్తుతం పాన్ సంబంధిత సేవలు మూడు వేర్వేరు వేదికల ద్వారా అందుతున్నాయి. అవే ఈఫైలింగ్ పోర్టల్, యూటీఐఐటీఎస్‌ఎల్ పోర్టల్, ప్రొటీన్ ఈగవర్నెన్స్ పోర్టల్. పాన్ 2.0తో ఇవన్నీ ఒక్కటైపోనున్నాయి. అలా వచ్చే యూనిఫైడ్ పోర్టల్ ద్వారానే అన్ని సేవలు అందరికీ అందనున్నాయి. గత ఏడాది నవంబర్ 25న రూ.1,435 కోట్ల పాన్ 2.0 ప్రాజెక్ట్‌కు ఆర్థిక వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక ప్రస్తుత పాన్ కార్డుదారులు అప్‌గ్రేడ్ అయిన పాన్ 2.0 వ్యవస్థలో మళ్లీ కొత్తదాని కోసం దరఖాస్తు పెట్టుకోనక్కర్లేదు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 81.24 కోట్లకుపైగా పాన్ కార్డులున్నాయి. 73 లక్షలకుపైగా టాన్లున్నాయి.

# ఏయూ ఎస్‌ఎఫ్‌బీతో ఎస్బీఐ లైఫ్ జట్టు




దేశంలోని స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఎస్‌ఎఫ్‌బీ)లలో అతిపెద్దదైన ఏయూ ఎస్‌ఎఫ్‌బీతో ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ జట్టు కట్టింది. వ్యూహాత్మక కార్పొరేట్ ఏజెన్సీ భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నది. ఇందులోభాగంగా ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌కు చెందిన ప్రొటెక్షన్, సేవింగ్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్, చైల్డ్, మనీ బ్యాక్, రిటైర్మెంట్ తదితర పాలసీలను ఏయూ ఎస్‌ఎఫ్‌బీ తమ కస్టమర్లకు అందించనున్నది. దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల్లో 4 కేంద్రపాలిత ప్రాంతాల్లో ఏయూ ఎస్‌ఎఫ్‌బీకి 2,505కుపైగా బ్రాంచీలున్నాయి. కాగా, 2047కల్లా దేశంలోని అందరికీ బీమా సదుపాయం ఉండాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యంలో భాగంగానే కలిసి ముందుకెళ్తున్నట్టు ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఈ సందర్భంగా తెలియజేసింది.

# చాలాకాలం తర్వాత స్వల్పంగా బలపడ్డ రూపాయి



అమెరికన్ డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ సోమవారం స్వల్పంగా బలపడిరది. కొంతకాలంగా క్షీణిస్తూ వస్తున్న రూపాయికి ఇది కాస్త ఊరటగా చెప్పవచ్చు. ఇవాళ ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 87.36 రూపాయల వద్ద స్థిరపడిరది. దాంతో ఈ ఏడాదిలో నమోదైన గరిష్ఠ పతనం నుంచి రూపాయి కాస్త కోలుకున్నట్లయ్యింది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఆ సమయంలో ఒక డాలర్‌కు రూ.88.10 వరకు చెల్లించాల్సి వచ్చింది. దాంతో పోలిస్తే ఇవాళ్టి 87.36 రూపాయలు కొంత సానుకూలమని చెప్పవచ్చు. అయితే ఈ మధ్యకాలంలో రూపాయి తీవ్ర ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. గడిచిన ఏడాది కాలంలో రూపాయి విలువ 4.06 శాతం బలహీనపడగా.. గత నెల రోజుల్లోనే 1.77 శాతం పతనమైంది. ఈ ఏడాది జనవరి నుంచి చూసినప్పుడు డాలర్‌పై రూపాయి విలువ సుమారు 1.82 శాతం మేర నష్టపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన గణాంకాలు, రిజర్వ్ బ్యాంక్ చర్యలు, లేదా ప్రపంచ మార్కెట్లలోని సానుకూల సెంటిమెంట్ లాంటి కారణాల వల్ల రూపాయికి డిమాండ్ పెరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే ఈ పురోగతి తాత్కాలికమే కావచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ త్రైమాసికం చివరి నాటికి డాలర్‌తో రూపాయి మారకం విలువ తిరిగి 87.52 రూపాయలకు చేరే అవకాశం ఉంది. రాబోయే 12 నెలల్లో కూడా రూపాయి మారకం విలువ స్వల్పంగా క్షీణించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆర్థిక వ్యవస్థలో స్థిరమైన మెరుగుదల ఉంటేనే రూపాయి విలువ దీర్ఘకాలంలో నిలదొక్కుకుంటుందని నిపుణులు చెబుతున్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
బుధవారం-06- ఆగస్టు 2025


# అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతల నడుమ ఆర్మీ కీలక పోస్ట్

- పాక్‌కు అమెరికా ఆయుధ సరఫరాపై 1971 నాటి కథనం షేర్
- రష్యా నుంచి చమురు కొనుగోలుపై భారత్‌కు ట్రంప్ హెచ్చరిక
- భారత్‌పై సుంకాలు భారీగా పెంచుతామని ట్రంప్ వ్యాఖ్య
- ట్రంప్ ఆరోపణలను తీవ్రంగా ఖండిరచిన భారత విదేశాంగ శాఖ
- అమెరికా, ఈయూలది రెండు నాల్కల ధోరణి అని భారత్ విమర్శ


05 AUG 1971

U.S. Arms Worth $2 Billion Shipped To Pakistan Since '54

From Our Special Representative
NEW DELHI, Aug 4—Mr V C Shukla, Minister for Defence Production told the Rajya Sabha today that precautions had been taken to see that there was no accretion to Pakistan's military strength. All possible sources of supply including NATO Powers, had been contacted he said.
While precise information on the arms supplied to Pakistan after March 26 (when it cracked down on Bangladesh) was not available Mr Shukla said that China had supplied "large quantities" Non-lethal items, contracted for before March 25, had been supplied by the USA, according to Washington reports". The Soviet Government had 'described as incorrect" reports of supplies of military hardware and "the French Government had informed us toward the end of June that they would not make deliveries even against old contracts".
Mr Shukla said that both China and the USA supplied Pakistan with arms at concessional rates or "throw-away prices". The French sold them against hard cash "with no concessions".
"Our estimate" of the value of US arms shipments to Pakistan since they entered into arms pact in 1954 was $2 billion he told Mr Bhupesh Gupta (CPI). Mr Arjun Arora who complained that US arms supplies were being minimized by the Minister and demanded retaliatory action such as confiscation of US property, was told that while the member's views were noted no such action was contemplated.
The French arms supply to Pakistan, the Minister said had so far included Mirage aircraft, Matra air-to-air missiles, air-to-ground rockets, Alouette helicopters, aircraft spares and ammunition, Daphne class submarines, spares and torpedoes, and tank and artillery ammunition.
On the question of further action by India on the affair of the Indian plane hijacked to Pakistan and destroyed, several members clashed with Mr Swaran Singh when he described the matter as "old hat" and said that he did not remember who the hijackers were and which of the two had been employed in Indian intelligence service.

[redacted]

Yahya Talks Again Of War

KARACHI, Aug. 4.—President Yahya Khan said in a television interview broadcast here today that Pakistan would go to war if any "aggression" was committed against East Pakistan, reports AFP.
In the interview, given on July 30, he said "continuous shelling by the Indian Army on the East Pakistani borders had brought both countries very close to war".
It was only because of patience shown by Pakistan that war had so far been averted. He warned that Pakistan was fully prepared to fight in self-defence.
Anyone, he said, having an idea of taking a piece of Pakistani territory should note that it would mean war and "an overall war".
"One side alone could not "defuse" the situation. "I cannot tell my Army to stop firing .. We do not come from a creed that believes that if somebody slaps you on one cheek, you should turn the other cheek. I am afraid that for the defence of the country I will not turn the other cheek I will hit back".
UNI adds: In a White Paper today, Pakistan repeated the familiar allegation that India was "conspiring to break up Pakistan". The 125-page White Paper on the situation in East Bengal issued late tonight also accused India of colluding with Bangabandhu Sheikh Mujibur Rahman's Awami League, radio Pakistan said.


అమెరికాతో భారత్ వాణిజ్య సంబంధాల విషయంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో, భారత సైన్యం పరోక్షంగా చురక లంటించింది. ఉగ్రవాదులకు స్వర్గధామమైన పాకిస్థాన్‌కు అమెరికా దశాబ్దాల పాటు ఎలా ఆయుధాలు సరఫరా చేసిందో గుర్తుచేస్తూ ఒక పాత వార్తాపత్రిక కథనాన్ని సోషల్ మీడియాలో పంచుకుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పోస్ట్ ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత సైన్యంలోని ఈస్టర్న్ కమాండ్, మంగళవారం "ఆ రోజు... ఈ రోజు 1971 ఆగస్టు 5" అనే శీర్షికతో 1971 నాటి ఒక ఆంగ్ల పత్రిక క్లిప్పింగ్‌ను షేర్ చేసింది. "1954 నుంచి పాకిస్థాన్‌కు 2 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ఆయుధాలు" అనే శీర్షికతో ఉన్న ఆ కథనం, బంగ్లాదేశ్ విమోచన యుద్ధం జరిగిన 1971 వరకు పాకిస్థాన్‌కు అమెరికా ప్రధాన ఆయుధ సరఫరాదారుగా ఎలా కొనసాగిందో వివరిస్తోంది. భారత్ రష్యా నుంచి రాయితీ ధరకు చమురు కొనుగోలు చేయడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కారణంగా భారత్‌పై భారీగా సుంకాలు విధిస్తామని, జరిమానా వేస్తామని హెచ్చరించారు. "రష్యా యుద్ధ యంత్రం వల్ల ఉక్రెయిన్‌లో ఎంతమంది చనిపోతున్నా భారత్ పట్టించుకోవడం లేదు. అందుకే భారత్ అమెరికాకు చెల్లించే సుంకాలను నేను గణనీయంగా పెంచుతాను" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు.

**గట్టిగా బదులిచ్చిన భారత్**

ట్రంప్ వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. అమెరికా ఆరోపణలు అన్యాయమైనవి, అహేతుకమైనవని తిప్పికొట్టింది. ఉక్రెయిన్ సంక్షోభం ప్రారంభమైనప్పుడు రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునేలా అమెరికాయే చురుకుగా ప్రోత్సహించిందని గుర్తుచేసింది. అంతేకాకుండా, అమెరికా, ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల రెండు నాల్కల ధోరణిని భారత్ ఎండగట్టింది. అమెరికా ఇప్పటికీ తన అణు విద్యుత్ కేంద్రాల కోసం రష్యా నుంచి యురేనియం హెక్సాఫ్లోరైడ్‌ను దిగుమతి చేసుకుంటోందని, కానీ భారత్‌ను విమర్శించడం సరికాదని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, భారత సైన్యం అమెరికాపాకిస్థాన్ పాత బంధాన్ని గుర్తుచేయడం దౌత్య వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

- ఆర్టికల్ 370 రద్దు సమయంలో జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా బాధ్యతలు
- బీహార్, గోవా, మేఘాలయ రాష్ట్రాలకు కూడా గవర్నర్‌గా సేవలు
- రైతు సమస్యలపై ప్రభుత్వ విధానాలను తరచూ విమర్శించిన నేత
- కాంగ్రెస్, జనతాదళ్, బీజేపీ వంటి పలు పార్టీలలో పనిచేసిన అనుభవం


భారత రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సీనియర్ నేత, జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ (79) కన్నుమూశారు. దేశ రాజకీయాల్లో అత్యంత కీలకమైన ఆర్టికల్ 370 రద్దు సమయంలో జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా పనిచేసి ఆయన దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచారు. సుదీర్ఘకాలం అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు. 1960వ దశకంలో మీరట్‌లో విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన సత్యపాల్ మాలిక్, ఐదు దశాబ్దాలకు పైగా ప్రజా జీవితంలోనే గడిపారు. ఉత్తరప్రదేశ్ శాసన సభ్యుడిగా, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, పర్యాటక శాఖ సహాయ మంత్రిగా పలు ఉన్నత పదవులను ఆయన అలంకరించారు. కాంగ్రెస్, జనతాదళ్, బీజేపీ వంటి పలు పార్టీలలో పని చేసిన అనుభవం ఆయన సొంతం. ఆయన రాజకీయ జీవితంలో అత్యంత కీలకమైన, చరిత్రాత్మకమైన ఘట్టం జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా పనిచేసిన కాలం. 2018 నుంచి 2019 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగారు. ఆయన హయాంలోనే కేంద్ర ప్రభుత్వం కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసింది. కశ్మీర్‌కు గవర్నర్‌గా వ్యవహరించిన సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రశంసలతో పాటు విమర్శలను కూడా ఎదుర్కొన్నాయి. జమ్మూకశ్మీర్‌తో పాటు బీహార్, గోవా, మేఘాలయ రాష్ట్రాలకు కూడా సత్యపాల్ మాలిక్ గవర్నర్‌గా సేవలందించారు. గవర్నర్ పదవిలో ఉన్నప్పటికీ, ప్రజా సమస్యలపై, ముఖ్యంగా రైతుల హక్కుల కోసం ఆయన తరచూ గళం విప్పేవారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను బహిరంగంగా విమర్శించి సంచలనం సృష్టించారు. తన చివరి రోజుల్లో క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, సామాజిక న్యాయం, బడుగు వర్గాల సంక్షేమంపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ మార్గనిర్దేశం చేశారు.




# ఉత్తరాఖండ్‌లో జలప్రళయం..

- గ్రామాన్ని ముంచెత్తిన వరద..
- 60 మంది గల్లంతు..

ఉత్తరాఖండ్ రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. తాజాగా ఉత్తరకాశీ జిల్లాని వరద చుట్టుముట్టింది. క్లౌడ్‌బరస్ట్ కారణంగా కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షానికి ఖీర్ గంగా నది ఒక్కసారిగా విరుచుకుపడిరది. ఆకస్మిక వరదలు సంభవించాయి. పలు చోట్ల భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. వరద ప్రవాహం ధరాలీ గ్రామాన్ని ముంచెత్తడంతో వందలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఊహించని జలప్రళయంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. ఈ విపత్తులో దాదాపు 60 మంది గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న ఆర్మీ, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చేపడుతున్నారు. ఇందుకు సంబంధించిన భయానక దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.



# నిజమైన భారతీయులెవరో చెప్పేది జడ్జీలు కాదు

- ప్రియాంకా గాంధీ



**న్యూఢిల్లీ:** చైనా మన భూభాగాన్ని ఆక్రమించినట్లు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సోమవారం సుప్రీంకోర్టు సీరియస్ అయిన విషయం తెలిసిందే. నిజమైన భారతీయులు అలా మాట్లాడరు అని కోర్టు ఆ కేసులో పేర్కొన్నది. కోర్టు చేసిన వ్యాఖ్యలపై రాహుల్ సోదరి ప్రియాంకా గాంధీ స్పందించారు. ఇవాళ పార్లమెంట్ ఆవరణలో అడిగిన ఓ ప్రశ్నకు ఆమె బదులిస్తూ రాహుల్‌ను సమర్థించారు. ప్రశ్నలు వేయడం, ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రతిపక్ష నేత విధి అని ఆమె అన్నారు. నిజమైన భారతీయులు కాదా అన్న స్టేట్మెంట్‌పై మాట్లాడుతూ.. న్యాయ వ్యవస్థ పట్ల పూర్తి గౌరవం ఉందని, కానీ నిజమైన భారతీయుడిని తేల్చేది జడ్జీలు కాదు అని ఆమె అన్నారు. రాహుల్ గాంధీ సైన్యాన్ని, సైనికులను ఎల్లప్పుడూ గౌరవించారని ఆమె పేర్కొన్నారు. నిజమైన భారతీయుడు ఎవరన్న దానికి నిర్వచనం ఎవరు ఇస్తారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. పార్లమెంట్‌లో ప్రశ్నలు వేస్తే సమాధానం ఇవ్వడం లేదని, కానీ పార్లమెంట్ బయట మాట్లాడితే జాతివ్యతిరేకులమని ముద్ర వేస్తున్నట్లు ఆరోపించారు. ఇలాంటి సందర్భంలో నిజమైన భారతీయుడికి నిర్వచనం ఎవరు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. మేం నిజమైన భారతీయులమని, అందుకే దేశం తరపున ప్రశ్నలు వేస్తున్నామన్నారు.

# రాహుల్‌పై మోదీ విసుర్లు

- యావత్ ప్రపంచం వారి ప్రవర్తనను చూసింది
- వాళ్లను మనమెందుకు ఆపాలి?
- తరచు ఆయన చిన్నపిల్లవాడిలా ప్రవర్తిస్తుంటారని, సుప్రీంకోర్టు కూడా ఆయనను మందలించింది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ :** ఆపరేషన్ సిందూర్‌పై విపక్షాలు పార్లమెంటులో చర్చకు పట్టుబట్టి ప్రభుత్వం ముందు నిలవలేక పోయాయని, ఇప్పుడు ఎందుకు చర్చకు పట్టుబట్టామా అని విచారిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు వచ్చిన ఒకే ఒక్క అవకాశాన్ని కూడా వినియోగించుకోలేకపోయాయని అన్నారు. లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీపై కూడా వ్యంగ్యాస్త్రాలు విసిరారు. మంగళవారంనాడిక్కడ జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మోదీ మాట్లాడారు.

ఆపరేషన్ సిందూర్‌పై విపక్షాలు ప్రశ్నలు లేవెనత్తి తమకు తామే హాని చేసుకున్నాయని ప్రధాని విమర్శించారు. 'ఇలాంటి మరిన్ని డిబేట్లకు వాళ్లు డిమాండ్ చేయాలని కోరుకుంటున్నాం. వాటిని సంతోషంగా అంగీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం. యావత్ ప్రపంచం వారి ప్రవర్తనను చూసింది. వాళ్లను మనమెందుకు ఆపాలి?' అని మోదీ అన్నారు. కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఆయన ఏదో ఒకటి చెబుతూనే ఉంటారని, తరచు ఆయన చిన్నపిల్లవాడిలా ప్రవర్తిస్తుంటారని, సుప్రీంకోర్టు కూడా ఆయనను మందలించిందని అన్నారు. యావద్దేశం వాళ్ల ఆకతాయితనాన్ని చూసిందన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను ప్రశంసిస్తూ, ఇప్పుడు ఆయన సుదీర్ఘకాలంగా హోం మంత్రిగా పని చేసిన క్రెడిట్ దక్కించుకున్నారని అన్నారు. దీనికి ముందు, పార్లమెంటులో ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ప్రధానమంత్రికి పార్టీ ఎంపీలు ఘనస్వాగతం పలికారు. 'హర్ హర్ మహదేవ్' నినాదాల మధ్య ఆయనను సత్కరించారు. హోం మంత్రి అమిత్‌షా మోదీ మెడలో దండవేయడంతో ఎంపీలు చప్పట్లు చరుస్తూ సంతోషం వ్యక్తం చేసారు.

**ఆపరేషన్ సిందూర్‌పై తీర్మానం**

ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆపరేషన్ సిందూర్‌పై ఒక తీర్మానాన్ని ఆమోదించారు. 'ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ మహదేవ్‌ను ఎంతో అంకితభావంతో, సాహసంతో చేపట్టిన సాయుధ బలగాలను అభినందిస్తున్నాం. దేశ ప్రయోజనాలను కాపాడేందుకు వారెంతో అంకితభావంతో త్యాగాలకు వెనుదీయకుండా సేవలదించారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం' అని ఆ తీర్మానం పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అసాధారణ, విజనరీ నాయకత్వాన్ని ప్రశంసించింది. కీలక సమయాల్లో దేశానికి సరైన దిశానిర్దేశం చేసేందుకు తీసుకున్న కీలక నిర్ణయాల ద్వారా దేశప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చారంటూ కొనియాడిరది.

# వందే భారత్ తొలి స్లీపర్ ట్రెయిన్ ప్రారంభం

- సెప్టెంబర్ నెలలో పట్టాలెక్కనున్న ఈ కొత్త రైలు
- ఇది 508 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 2 గంటల 7 నిమిషాల్లో చేరుకుంటుంది
- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

రైలు ప్రయాణికులకు రైల్వే మంత్రిత్వ శాఖ శుభవార్త చెప్పింది. త్వరలో వందే భారత్ తొలి స్లీపర్ రైలు ప్రారంభమవుతుందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. సెప్టెంబర్ నెలలో పట్టాలెక్కనున్న ఈ కొత్త రైలు భారత రైల్వేలో విప్లవాత్మక మార్పులను తీసుకురానుందని మంత్రి ప్రకటించారు. అదేవిధంగా ముంబైఅహ్మదాబాద్ మధ్య దేశంలోనే తొలి బుల్లెట్ రైలు సేవలు త్వరలో ప్రారంభమవుతాయని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. ఇది 508 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 2 గంటల 7 నిమిషాల్లో చేరుకుంటుందని తెలిపారు. ఇక సెప్టెంబర్‌లో పట్టాలెక్కబోతున్న తొలి వందే భారత్ స్లీపర్ రైలు ప్రత్యేకతల విషయానికి వస్తే.. అది ఒక కొత్త రకం సెమీ హైస్పీడ్ రైలు. భారత రైల్వేలో రాత్రిపూట ప్రయాణాలకు సౌకర్యవంతమైన ప్రత్యామ్నాయంగా దీన్ని రూపొందించారు. ప్రస్తుతం దేశంలో 50 కంటే ఎక్కువ వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. కానీ అవి కేవలం చైర్ కార్ సౌకర్యంతో శతాబ్ది రూట్‌లలో నడుస్తున్నాయి. ఈ వందే భారత్ స్లీపర్ రైళ్లను రాజధాని రూట్లలో నడిచేలా రూపొందించారు. ఈ రైళ్లు గంటకు 180 కిలోమీటర్ల వేగంతో నడుస్తాయి. ఏసీ ఫస్ట్‌క్లాస్, ఏసీ 2 టయర్, ఏసీ 3 టయర్ సహా 16 కోచ్‌లతో 1,128 మంది ప్రయాణికుల సామర్థ్యాన్ని ఈ రైళ్లు కలిగి ఉంటాయి. ఇవి న్యూఢిల్లీహౌరా, న్యూఢిల్లీముంబై, న్యూఢిల్లీపుణె, న్యూఢిల్లీసికింద్రాబాద్ మధ్య నడిచే అవకాశం ఉంది. అయితే ఈ విషయంలో రైల్వే బోర్డు తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సోమవారం భావ్‌నగర్‌లో డిజిటల్‌గా మూడు కొత్త రైళ్లను ప్రారంభించారు. వాటిలో అయోధ్య ఎక్స్‌ప్రెస్, రేవా పుణే ఎక్స్‌ప్రెస్, జబల్‌పూర్‌రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ ఉన్నాయి. అలాగే 8 అమృత్ భారత్ రైళ్లను కొత్తగా ప్రవేశపెట్టినట్టు ఆయన తెలిపారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# సినీ కార్మికుల సమ్మె తీవ్రం

అన్నపూర్ణ స్టూడియో వద్ద ‘ఉస్తాద్‌భగత్‌సింగ్ ’షూటింగ్ అడ్డగింత
వేతన పెంపును వ్యతిరేకిస్తున్న నిర్మాతలు



కార్మికుల వేతనాలు 30శాతం పెంచాలంటూ తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆదివారం ప్రకటన విడుదల చేయడంతో తెలుగు చిత్ర పరిశ్రమలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఫెడరేషన్ కోర్కెలు చిన్న నిర్మాతల నడ్డి విరిచేలా ఉన్నాయంటూ సోమవారం ఫిల్మ్ ఛాంబర్ మండిపడిరది. ఈ వివాదం కారణంగా సోమవారం జరగాల్సిన అల్లరి నరేష్ కొత్త సినిమా ప్రారంభోత్సవం వాయిదా పడిరది. హైదరాబాద్ అన్నపూర్ణ ఏడెకరాల్లో జరుగుతున్న పవన్‌కల్యాణ్ ‘ఉస్తాద్ భగత్‌సింగ్’ సినిమా షూటింగ్‌ని అడ్డుకుంటూ సోమవారం సినీ కార్మిక సంఘాలు ఘర్షణకు దిగాయి. ఈ సమస్యపై సామరస్యపూర్వక పరిష్కారం కోసం కార్మికశాఖ కమీషనర్ ఆధ్వర్యంలో ప్రస్తుతం జరుగుతున్న చర్చల పర్యావసానం ఎలా ఉంటుందో వేచి చూడాలి. వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తున్న తెలుగు ఫిలిం ఫెడరేషన్‌కు చెందిన 24 క్రాఫ్ట్స్ కార్మికులను పక్కన పెట్టి ఇతర రాష్ట్రాలనుంచి తీసుకువచ్చిన కార్మికులతో షూటింగ్ నిర్వహిస్తున్న వ్యవహారంతో జూబ్లీహిల్స్‌లోని అన్నపూర్ణ స్టూడియోవద్ద సోమవారం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. మైత్రీ మూవీస్ సంస్థ నిర్మిస్తున్న పవన్ కళ్యాణ్ నటించిన ‘ఉస్తాద్ భగత్‌సింగ్’ షూటింగ్‌ను బొంబాయి, చెన్నైకి చెందిన కార్మికులతో చేస్తున్నారంటూ పెద్ద ఎత్తున కార్మికులు అన్నపూర్ణ స్టూడియోలోకి చొచ్చుకుపోయేందుకు యత్నించారు. దీంతో అక్కడకు చేరుకున్న పోలీసులు వారిని అడ్డుకోవడంతో వారంతా స్టూడియో గేటుముందు బైఠాయించారు. తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. 30శాతం వేతనాలను పెంచాలంటూ గత నాలుగు నెలలుగా ఫిల్మ్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తుంటే సమయం ఇవ్వాలంటూ కాలయాపన చేశారని కార్మికులు ఆరోపించారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న 12 సినిమాలకు సంబంధించిన నిర్మాతలు వేతన పెంపుకు అంగీకరించగా, మైత్రీ మూవీస్ సంస్థ మాత్రం ససేమిరా అంటూ మొండికేసిందనీ, పైగా ఫెడరేషన్‌కు చెందిన కార్మికులను కాకుండా బయటి ప్రాంతాలనుంచి కార్మికులను తెచ్చి షూటింగ్ కొనసాగించడం దారుణమని ఆరోపించారు. మైత్రీ మూవీస్‌కు చెందిన 6 సినిమాల కోసం పనిచేసిన ఫెడరేషన్ కార్మికులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సుమారు 2గంటలపాటు ఆందోళన అనంతరం ఫెడరేషన్ ప్రతినిధులతో చర్చలకు పిలవడంతో ఆందోళనను తాత్కాలికంగా విరమించారు.

**కార్మికుల వేతన పెంపును వ్యతిరేకించిన టీఎఫ్‌సీసీ** : సినీ కార్మికుల వేతన పెంపును నిర్మాతలంతా వ్యతిరేకించారని తెలియజేస్తూ సోమవారం టీఎఫ్‌సీసీ (తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్) ఓ ప్రకటన విడుదల చేసింది. ‘సామరస్యపూర్వక పరిష్కారం కోసం కార్మికశాఖ కమీషనర్ మార్గదర్శకత్వంలో చర్చలు జరుగుతున్న వేళ, లేబర్ కమీషనర్ మాటలను ధిక్కరిస్తూ ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నిర్ణయం తీసుకోవడం చాలా బాధాకరం. చిన్న నిర్మాతలు భరించలేని స్థాయిలో వేతనాలు పెంపును యూనియన్స్ డిమాండ్ చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. కనీస వేతన చట్టం ప్రకారం.. ఏ కార్మికుడినైనా నియమించుకునే హక్కు నిర్మాతలకు ఉంది. కార్మిక శాఖ కమీషనర్‌తోపాటు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కూడా నిర్మాతల స్వయం ప్రతిపత్తిని సమర్థిస్తూ ఉత్తర్వ్యులు జారీ చేసింది.’ అని ప్రకటనలో టీఎఫ్‌సీసీ పేర్కొంది. ఇతర సినీ ఇండస్ట్రీలతో పోలిస్తే తెలుగు సినీ పరిశ్రమలో ఇస్తున్న వేతనలు చాలా ఎక్కువని, నిర్మాతలు ఇవ్వగలిగే వేతనానికి పని చేయాలనుకున్న వర్కర్లు యూనియన్‌లో లేకపోయినా.. వారితో షూటింగ్ చేయించుకోవడానికి నిర్మాతలు సిద్ధంగా ఉన్నారని, సభ్యత్వం పేరుతో లక్షలు డిమాండ్ చేస్తూ ఔత్సాహికులు ఇండస్ట్రీకి రాకుండా అవరోధాలు కలిగిస్తున్నారని కార్మిక యూనియన్లపై నిర్మాతలు ప్రకటనలో మండిపడ్డారు.

# నచ్చిన కార్మికులతోనే షూటింగ్ అంటున్న ఛాంబర్




తెలుగు సినిమా షూటింగ్స్ బంద్ సోమవారం పాక్షికంగా జరిగింది. కొంతమంది నిర్మాతలు కార్మికులతో ఒప్పందాలను చేసుకుని షూటింగ్స్ ను కొనసాగించారు. మరికొందరు ఓపెనింగ్స్ జరుపుకున్నారు. వేతనాల పెంపుకు అంగీకరించకుండా వేరే కార్మికులతో షూటింగ్స్ జరుపుకుంటున్న వారిని ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి కె.ఎల్. దామోదర ప్రసాద్ ఓ లేఖను విడుదల చేశారు. ఇక మీదట యూనియన్ వర్కర్స్‌తో సంబంధం లేకుండా నైపుణ్యం ఉన్నవారిని వినియోగించుకుని, సినిమాలు నిర్మించే స్వేచ్ఛ నిర్మాతలకు ఉందని ప్రకటించారు. ఆ లేఖ పూర్తి పాఠం ఇది.

1) తెలుగు చలన చిత్ర పరిశ్రమ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఇప్పటికే చాలా ఇబ్బందికర పరిస్థితులలో ఉంది. ఇటువంటి సమయంలో వేతనాలు పెంచడం, అందులోనూ గౌరవనీయులైన కార్మిక శాఖ కమీషనర్ మార్గదర్శకత్వంలో, సామరస్యపూర్వక పరిష్కారం కోసం చర్చలు జరుగుతున్న సందర్భంలో ఫెడరేషన్ వారు లేబర్ కమీషనర్ గారి మాటను ధిక్కరిస్తూ 03082025వ తేదిన 0408 2025 తేది నుండి 30శాతం వేతనాలు, ప్రొడ్యూసర్ నుండి సంబంధిత కన్ఫర్మేషన్ లెటర్ ఇచ్చిన వారికి మాత్రమే, సంబంధిత లెటర్ ఫెడరేషన్ ద్వారా యూనియన్లకు తెలియచేసిన తరువాత మాత్రమే విధులకు వెళ్ళాలని నిర్ణయించడం చాలా బాధకరం, ఇది నిజాయితీతో కూడిన చర్చల స్ఫూర్తిని దెబ్బ తీస్తుంది.

2) తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల చిన్న నిర్మాతలు భరించలేని స్థాయిలో వేతనాలు పెంపును యూనియన్స్ డిమాండ్ చేయటం చిన్న నిర్మాతలకు ఆమోదయోగ్యం కాదు, ఆ పెంపు వారు భరించే స్థాయిలో లేదు. ప్రతి చిన్న నిర్మాత ఈ పెంపుదలకు వ్యతిరేకంగా ఉండడం గమనార్హం. అందువలన ప్రస్తుత పరిస్థితులలో భరించలేని ఈ పెంపును నిర్మాతలందరూ ఏకగ్రీవంగా వ్యతిరేకించడమైనది. కనీస వేతనాల చట్టం ప్రకారం, కనీస వేతనాలు చెల్లించే ఏ కార్మికుడినైనా నియమించుకునే హక్కు నిర్మాతలకు ఉందని కార్మిక శాఖ కమిషనర్ స్పష్టం చేశారు. అదనంగా, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కూడా నిర్మాతల స్వయంప్రతిపత్తిని సమర్థిస్తూ ఒక ఉత్తర్వును జారీ చేసింది. ఫెడరేషన్ల ఒత్తిడి మరియు పోటీని నిరోధించే పద్ధతులను ఖండిస్తూ, అలాంటి నిబంధనలను అమలు చేయకుండా నిరోధించింది.

3) కాస్ట్ ఆఫ్ లివింగ్ విషయంలో మిగతా మెట్రోపాలిటన్ పట్టణాలతో పోలిస్తే మన హైదరాబాద్లో తక్కువ. అయిన్పటికిని మనం అన్ని యూనియన్ల వారికి ఎక్కువ వేతనాలు చెల్లించడం జరుగుచున్నది. ఇతర రాష్ట్రాల చలన చిత్ర పరిశ్రమలో ఇచ్చే వేతనాల కంటే మన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పని చేసే కార్మికులకు అధిక వేతనాలు చెల్లించుచున్నాము.

4) ఈ పరిస్థితుల నేపథ్యంలో, తెలుగు ఫిలిం చాంబర్ ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసింది. దీని ప్రకారం నిర్మాతలు ఎవరైతే నైపుణ్యం కలిగిన వర్కర్స్ తామివ్వగలిగే వేతనానికి పనిచేస్తారో వారెవరైనప్పటికి వారి యూనియన్లో ఉన్నా లేకున్నా వాళ్ళతో షూటింగ్స్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఎంతోమంది. ఔత్సాహిక నిపుణులు/కార్మికులు ఇండస్ట్రీలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ యూనియన్లలో సభ్యత్వం కొరకు లక్షలాది రూపాయలు డిమాండ్ చేస్తూ వారి ప్రవేశానికి సదరు యూనియన్లు వారు అవరోధం కలిగిస్తున్నారు. ఇది ఎంతో మంది నైపుణ్యవంతులైన కార్మికుల పొట్ట కొట్టడమే. ప్రతి ప్రాజెక్టు అవసరాలు మరియు వ్యక్తుల సామర్థ్యాల ఆధారంగా కార్మికులతో కలిసి పనిచేసే పూర్తి స్వేచ్ఛ నిర్మాతలకు ఉంటుంది.

5) ఎవరైనా ఔత్సాహిక నిపుణులు మరియు కార్మికులు సినీ రంగంలో పనిచేయాలంటే వారితో పని చేయించుకోవడానికి నిర్మాతలందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగినది. లక్షలాది రూపాయలు సభ్యత్వం కొరకు కట్టవలసిన పని లేదు. నైపుణ్యం ఉన్న కార్మికునికి పని కల్పించడమే మా ధ్యేయం.

6) తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి పరిశ్రమలోని అనేక రంగాలలో పని చేసి కళాకారులు, సాంకేతిక నిపుణులు మరియు ఇతర స్టేక్ హోల్డర్లు ఉంటారు. వీరందరితో పని చేస్తూ ఒక సానుకూల నిర్ణయం వైపు మండలి పని చేస్తుంది.

7) నిర్మాత లేనిదే సినిమా పరిశ్రమ లేదు. మన ఫిలిం ఇండస్ట్రీ మనుగడ కోసం నిర్మాత శ్రేయస్సు అతి ముఖ్యమైన విషయం అని కార్మిక సంఘాలు మరొక్కసారి గుర్తించాలి. మరి ఈ అంశాలపై తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు ఏ తీరుగా స్పందిస్తారో చూడాలి.

# ప్రయోగాలు చేయాల్సిందే..!

“నిన్నే పెళ్లాడతా’ సినిమా తర్వాత ‘అన్నమయ్య’ చేస్తుంటే ఇప్పుడు ఇలాంటి కథలెందుకని కొందరు నిరుత్సాహపరిచే ప్రయత్నం చేశారు. నాకు కొత్తదనం ఇష్టం. సెట్‌లో బోర్ కొట్టకుండా ఉండాలంటే వైవిధ్యభరితమైన పాత్రలు చేయాల్సిందే’ అన్నారు అగ్ర నటుడు నాగార్జున. ఆయన కీలక పాత్రలో రజనీకాంత్ కథానాయకుడిగా లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో రూపొందిన ‘కూలీ’ చిత్రం ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఏషియన్ మల్టీప్లెక్స్ సంస్థ తెలుగులో విడుదల చేస్తున్నది. సోమవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు లోకేష్ కనకరాజ్, శృతిహాసన్, సత్యరాజ్, సునీల్ నారంగ్, సురేష్‌బాబు, దిల్‌రాజు తదితరులు పాల్గొన్నారు. నాగార్జున మాట్లాడుతూ ‘ఈ సినిమాలో నేను పోషించిన ప్రతినాయకుడు ‘సైమన్’ పాత్ర దాదాపు హీరోలాంటిదే. ఈ కథ వినగానే బాగా నచ్చింది. దర్శకుడు లోకేష్ కనకరాజ్‌కు కొన్ని మార్పులు చెబితే ఆయన వాటిని పరిగణనలోకి తీసుకొని నా పాత్రను అద్భుతంగా తీర్చిదిద్దాడు. షూటింగ్ సమయంలో రజనీకాంత్‌గారు నన్ను కలిసినప్పుడు కొద్దిసేపు అలాగే చూస్తూ ఉండిపోయారు ‘మీరు ఇంత ఫిట్‌గా ఉన్నారని తెలిస్తే సినిమాలో వద్దని లోకేష్‌కు చెప్పేవాడిని’ అని సరదాగా అన్నారు. రజనీకాంత్‌గారి కమిట్‌మెంట్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇన్ని సినిమాలు చేసినా ఇప్పటికీ డైలాగ్స్ ప్రాక్టీస్ చేస్తుంటారు. ఈ సినిమా చేస్తున్న సమయంలో నేను మరింత బెటర్ యాక్టర్‌గా ఫీలయ్యాను’ అన్నారు.




# ఫిష్ వెంకట్ కుటుంబాన్ని పరామర్శించిన సోనూసూద్



తెలుగు చిత్రపరిశ్రమలో ఎంతో మంది ప్రేక్షకులను నవ్వించిన ప్రముఖ హాస్యనటుడు ఫిష్ వెంకట్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మృతి వార్త సినీ ఇండస్ట్రీకి తీరనిలోటు. ఎన్నో హాస్య భరితమైన పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయిన వెంకట్ మృతితో ఇండస్ట్రీ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ నటుడు, సామాజిక సేవా కార్యక్రమాలతో ‘రియల్ హీరో’గా పేరుగాంచిన సోనూసూద్ హైదరాబాద్‌కు వచ్చి ఫిష్ వెంకట్ కుటుంబాన్ని వ్యక్తిగతంగా పరామర్శించారు.

ఫిష్ వెంకట్ నివాసానికి సోనూసూద్ స్వయంగా వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి గౌరవం నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ ..’’మీ బాధను నేను కూడా అనుభవిస్తున్నాను. ఏదైన సాయం కావాలి అంటే నిర్భయంగా నన్ను సంప్రదించండి. మీకు నేను అండగా ఉంటాను,’’ అని అన్నారు. ప్రస్తుతం సోనూసూద్‌కి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. సోనూసూద్ దాతృత్వంపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. కోవిడ్19 మహమ్మారి సమయంలో దేశవ్యాప్తంగా వేలాది వలస కార్మికులకు బస్సులు, ట్రైన్‌లు ఏర్పాటు చేసి, ఆహారం, మందులు అందించి ప్రజల మనసుల్లో ‘మానవతావాది’గా నిలిచిన సోనూసూద్ ఇప్పుడు ఫిష్ వెంకట్ కుటుంబానికి ఈ విధంగా మద్దతుగా నిలవడం మరోసారి ఆయన మానవతా హృదయాన్ని ప్రతిబింబిస్తోంది. వెంకట్ కుటుంబాన్ని పరామర్శించడమే కాకుండా, బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పిన సోనూసూద్ చర్యపై సినీ వర్గాలు, అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. కాగా, ఫిష్ వెంకట్ తెలుగులో హాస్యనటుడిగా మూడు దశాబ్దాలుగా సినీ ఇండస్ట్రీలో కొనసాగుతూ, తనదైన శైలిలో ప్రేక్షకుల్ని అలరించారు. ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో చిన్నా పెద్దా పాత్రలు పోషిస్తూ, కామెడీకి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన మరణం తెలుగు సినిమా అభిమానులకు తీవ్ర దుఃఖాన్ని మిగిల్చింది.

## సొంతిళ్లను వదిలి.. నాలుగు అపార్ట్‌మెంట్స్‌ను
# అద్దెకు తీసుకున్న ఆమిర్ ఖాన్..!



బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ ఆమిర్ ఖాన్ ఇటీవలే తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. అందుకు కారణం ఆయన వ్యక్తిగత జీవితమే. బాలీవుడ్ మహిళా డైరెక్టర్ కిరణ్ రావుతో విడాకుల అనంతరం ఆమిర్ మళ్లీ ప్రేమలో పడ్డ విషయం తెలిసిందే. బెంగళూరుకు చెందిన గౌరీ స్ప్రాట్ అనే మహిళతో కొన్నాళ్లుగా డేటింగ్‌లో ఉన్నాడు. ఈ విషయాన్ని ఆమిర్ స్వయంగా వెల్లడిరచారు. ఇప్పుడు మరోసారి ఆయన హెడ్‌లైన్స్‌లో నిలిచారు. ఆమిర్ తన సొంత ఇంటిని వదిలి అద్దె ఇంటికి షిఫ్ట్ అవ్వడమే అందుకు కారణం. బాంద్రా వెస్ట్‌లోని పాలి హిల్ ప్రాంతంలో నర్గీస్ దత్ రోడ్‌లోగల విల్లో మోనా అనే సొసైటీలో నాలుగు అపార్ట్‌మెంట్లను ఆమిర్ అద్దెకు తీసుకున్నారు. నెలకు రూ.24.5 లక్షల అద్దె ప్రాతిపదికన లీజుకు తీసుకున్నారు. అద్దె ఏడాదికి 5 శాతం పెంపు ప్రాతిపదికన ఒప్పందం కుదుర్చుకున్నారు. మే 2025 నుంచి 2030 మే వరకూ ఐదు సంవత్సరాల పాటూ లగ్జరీ అపార్ట్‌మెంట్లను లీజుకు తీసుకున్నారు. లీజు ఒప్పందంలో భాగంగా రూ.1.46 కోట్లకు పైగా సెక్యూరిటీ డిపాజిట్ కూడా చేశారు. రూ.4 లక్షల స్టాంప్ డ్యూటీ, రూ.2,000 రిజిస్ట్రేషన్ ఫీజు కూడా చెల్లించారు. కాగా, ఆమిర్ ఖాన్‌కు విర్గో కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో 12 అపార్ట్‌మెంట్లు ఉన్న విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం సొసైటీలో డెవలెప్‌మెంట్ వర్క్స్ కారణంగా ఆయన అద్దె ఇంటికి షిఫ్ట్ అయినట్లు ముంబై మీడియా పేర్కొంది.

# ‘కూలీ’ విడుదలైన వెంటనే ఖైదీ 2 పట్టాలెక్కుతుంది : లోకేష్ కనగరాజ్

తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగార్జున, ఆమిర్ ఖాన్, శృతి హాసన్, సత్యరాజ్, ఉపేంద్ర తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తున్నాడు లోకేష్. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ ‘ఖైదీ 2’ సినిమాపై స్పందించాడు. కూలీ సినిమా విడుదలైన వెంటనే ఖైదీ 2 సినిమా పట్టాలెక్కుతుందని లోకేష్ కనగరాజ్ తెలిపారు. ఇది లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లోని ఒక భాగమని, మొదటి సినిమా ‘ఖైదీ’కి ఇది సీక్వెల్ అని ఆయన అన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి 35 పేజీల వరకు తాను స్టోరీ రాసుకున్నానని.. స్టోరీ కూడా మంచిగా వచ్చిందని తెలిపాడు. కార్తీ కథానాయకుడిగా నటించిన ఖైదీ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. దీనికి కొనసాగింపుగా ‘ఖైదీ 2’ను తెరకెక్కించబోతున్నాడు లోకేష్.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in